# కలం నిఘా

WWW.KALAMNIGHA.COM

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ మంగళవారం 10 డిసెంబర్ 2024

సంపుటి: 14, సంచిక: 251, పేజీలు 8, వెల: 4.00

Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam


### విశాఖ సముద్రంలో
## ఢీకొన్న బోట్లు



**విశాఖపట్నం డిసెంబర్ 9 (నిఘా న్యూస్)** విశాఖలోని ఋషికొండ బీచ్‌లో పెద్ద ప్రమాదం తప్పింది పెద జాలరి పేట ప్రాంతానికి చెందిన మత్స్యకారులు లక్ష్మణ్, పోలీరావు గురునాథ్,గణేష్ అప్పన్న

..మిగతా 2లో

### గ్రూప్-2
## హాల్ టికెట్ల విడుదల

**15, 16 తేదీల్లో గ్రూప్-2 పరీక్షలు**



2



## త్వరలో ఏపీ కేబినెట్‌లోకి
# నాగబాబు

**రాజ్యసభ సభ్యులు ఖరారు**

**నామినేషన్ దాఖలు చేయనున్న ముగ్గురు కూటమి అభ్యర్థులు**
**ఏకగ్రీవం కానున్న 3 స్థానాలు**

**హైదరాబాద్ డిసెంబర్ 9 (నిఘా న్యూస్):** డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ సోదరుడు నాగబాబుకు కేబినెట్‌లో చోటు దక్కింది. ఆయన్ను మంత్రి వర్గంలోకి తీసుకోవాలని నిర్ణయించినట్లు సీఎం చంద్రబాబు ప్రకటించారు. జనసేనలో చురుగ్గా పనిచేస్తోన్న నాగబాబు ప్రస్తుతం జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్న విషయం తెలిసిందే. తాజా ఈ నిర్ణయంతో నాగబాబు త్వరలో మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు.

**పొత్తుల్లో భాగంగా జనసేనకు 4 మంత్రి పదవులు:**

రాష్ట్రంలో అసెంబ్లీ స్థానాల సంఖ్యను అనుసరించి 25 మంత్రి పదవులకు అవకాశం ఉంది. కానీ, ప్రస్తుత మంత్రివర్గంలో 24 మంది ఉన్నారు. ప్రస్తుతం జనసేన పార్టీ నుంచి మంత్రులుగా పవన్ కల్యాణ్, కందుల దుర్గేశ్, నాదెండ్ల మనోహర్ మాత్రమే ఉన్నారు. కానీ, కూటమి పొత్తుల్లో భాగంగా జనసేనకు 4, బీజేపీకి ఒక మంత్రి పదవి ఇవ్వాల్సి ఉంది. భర్తీ కావాల్సిన ఆ ఒక్క స్థానం జనసేన నుంచి ఖరారు కావాల్సి ఉంది. ఈ నేపథ్యంలో నాగబాబును మంత్రిమండలిలోకి తీసుకోవాలని నిర్ణయించినట్లు సీఎం చంద్రబాబు తెలిపారు.

**రాజ్యసభ అభ్యర్థులు ఖరారు:**

మరోవైపు, రాష్ట్రంలో ఏర్పడిన 3 రాజ్యసభ స్థానాలకు బీజేపీ నుంచి ఒకరిని, టీడీపీ నుంచి ఇద్దర్ని ఎంపిక

..మిగతా 2లో

## కేటీఆర్ చెల్లికి
# తెలంగాణ తల్లి రూపమా!

**అచ్చంగా తెలంగాణ తల్లి లాంటి అమ్మను ఆవిష్కరించుకున్నాం**

- తెలంగాణ తల్లి అంటే దేవతలా కాదు
- ఇంట్లో అమ్మలా ఉండాలని ప్రజల ఆకాంక్ష
- ఎక్కడ్కైనా తల్లికి వజ్ర వైఢూర్యాలు, కిరీటం ఉంటుందా
- సోనియా లేకుంటే మరో జన్మలో నైనా తెలంగాణ వచ్చేది కాదు
- అసెంబ్లీలో రేవంత్ రెడ్డి ప్రకటనపై వాడీ వేడి చర్చ
- సోనియా గాంధీ విగ్రహ ఏర్పాటు, రూపకల్పనపై అసెంబ్లీలో మంత్రుల వివరణ




**హైదరాబాద్ డిసెంబర్ 9 (నిఘా న్యూస్):** తెలంగాణ తల్లి తల్లి రూపం, విగ్రహ ఏర్పాటుపై సిఎం రేంవత్ రెడ్డి చేసిన ప్రకటనపై అసెంబ్లీలో వాడీవేడీ చర్చ సాగింది. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగానే తమ ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రులు అన్నారు. సోనియా గాంధీ లేకుంటే మరో జన్మలో కూడా తెలంగాణ వచ్చేది కాదని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. శాసనసభలో ఆయన మాట్లాడుతూ ఇది తెలంగాణ రాష్ట్ర ప్రకటన రోజు నాలుగు కోట్ల ప్రజల కోరిక తీరిన రోజు అని అభివర్ణించారు. ఈ విషయాన్ని సభలో ప్రతిపక్ష నేత గతంలో స్వయంగా ప్రకటించారని గుర్తుచేశారు. తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ రోజున ప్రతిపక్షాలు రాద్ధాంతం చేస్తున్నాయని విమర్శించారు. గత పదేళ్లలో నీళ్లు, నిధులు, నియామకాలు ఏమీ రాలేదని చెప్పారు. అమ్మలాంటి తెలంగాణ తల్లిని ఆవిష్కరించుకుంటున్న ఈరోజు సభకు వచ్చి శుభాకాంక్షలు చెప్పేది పోయి బయట నిరసనలు చేస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు. వారికి తెలంగాణపై ప్రేమ లేదని, సొంత ఎజెండాతో పనిచేస్తున్నారని

..మిగతా 2లో



**మాజీ ఎమ్మెల్యే చెన్నమనేనికి**
## 30 లక్షల జరిమానా

**చెన్నమనేని రమేశ్ జర్మన్ పౌరుడే**

తెలంగాణ హైకోర్టు సంచలన తీర్పు

2



**కబేళాలకు తరలిస్తున్న**
## రాజన్న కోడెలు

**నిబంధనలకు విరుద్ధంగా అప్పగించినట్టు పలు ఆధారాలు**

2

### కుటుంబం కోసమే ఆలోచించిన....
# బీఆర్ఎస్ ప్రభుత్వం





- తెలంగాణ అంటేనే కవులు, కళాకారులకు పుట్టినిల్లు
- పదేళ్లలో బీఆర్ఎస్ అప్పులకుప్పగా మార్చింది
- ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా 'టీజీ'గా 'టీఎస్'
- తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించిన సీఎం
- అందెశ్రీని సన్మానించిన సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ డిసెంబర్ 9 (నిఘా న్యూస్):** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సాయంత్రం హైదరాబాదులో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించారు. సచివాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన 20 అడుగుల కాంస్య విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. వేదమంత్రాల సాక్షిగా సీఎం రేవంత్ రెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించారు. విగ్రహావిష్కరణ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ గేయ రచయిత

..మిగతా 2లో

### అదానీతో సీఎం రేవంత్‌రెడ్డి
## చీకటి ఒప్పందాలు

**రాహుల్ అదానీతో వ్యతిరేకిస్తే..**
**రేవంత్ అదానీతో జట్టు**

**మేము అక్రమాలను బయటపెడుతామనే అడ్డుకుంటున్నారు : మాజీ మంత్రి హరీశ్‌రావు**



**హైదరాబాద్ డిసెంబర్ 9 (నిఘా న్యూస్):** అదానీ దొంగ అని, అవినీతి చేసిండని రాహుల్ గాంధీ తిడితే, రేవంత్ రెడ్డి ఇక్కడ చీకటి ఒప్పందాలు చేసుకుంటున్నాడని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ధ్వజమెత్తారు. శాసనసభలోకి వెళ్లకుండా ప్రతిపక్ష నాయకులను అడ్డుకొని అరెస్టులు చేయడం పట్ల హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామని హరీశ్‌రావు పేర్కొన్నారు. అదానీతో వేలకోట్ల రూపాయలు ఒప్పందాలు చేసుకుంటడు. ఇదెక్కడి న్యాయమన్నారు. వివిధ మార్గాల్లో ప్రతిపక్షాలు నిరసనలు తెలుపుతుంటే అడ్డుకోవడం దుర్మార్గమన్నారు. అక్రమ సంబంధాలు, చీకటి ఒప్పందాలు బయట పడుతాయని ప్రతిపక్షాన్ని

..మిగతా 2లో

# అసెంబ్లీ గేటు వద్ద టీషర్ట్ లొల్లి!



**అదానీ, రేవంత్ భాయ్ భాయ్..**
**బీఆర్ఎస్ నాయకులను అడ్డుకున్న పోలీసులు**
**పోలీసులను నిలదీసిన కేటీఆర్**
**కేటీఆర్ఎస్ పోలీస్‌స్టేషన్‌కు తరలింపు**

**హైదరాబాద్ డిసెంబర్ 9 (నిఘా న్యూస్):** తెలంగాణ అసెంబ్లీ గేటు వద్ద టీ షర్ట్స్ లొల్లి జరిగింది. అదానీ రేవంత్ భాయ్ భాయ్ అంటూ బీఆర్ఎస్ సభ్యులు నినాదాలు చేశారు. అదానీ, రేవంత్ ఫొటోలు ఉన్న టీ షర్టులను ధరించి అసెంబ్లికి రావడంతో.. బీఆర్ఎస్ సభ్యులను గేటు వద్దే అడ్డుకున్నారు. దీంతో అసెంబ్లీ గేటువద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ధర్నా చేశారు. అటు అమరవీరుల స్థూపానికి నివాళులర్పించి

..మిగతా 2లో

## మళ్లీ రాజ్యసభకు ఆర్.కృష్ణయ్య

**రాజ్యసభకు నామినేటెడ్ చేసిన బీజేపీ**



**హైదరాబాద్ డిసెంబర్ 9 (నిఘా న్యూస్):** బీసీ ఉద్యమ నాయకుడు ఆర్ కృష్ణయ్యకు మళ్లీ రాజ్యసభ పదవి వరించింది. భారతీయ జనతా పార్టీ ఆర్ కృష్ణయ్యను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి రాజ్యసభకు నామినేట్ చేసింది. ఈ క్రమంలో ఆర్ కృష్ణయ్య మంగళవారం నామినేషన్ దాఖలు చేయనున్నారు. మళ్లీ రాజ్యసభ పదవి వరించడంతో

..మిగతా 2లో



## పార్లమెంట్ ఎదుట ఎంపీల ఆందోళన

### అదానీ ఫొటోలతో రాహుల్ నిరసన

న్యూఢిల్లీ, డిసెంబర్ 9 (నిఘా న్యూస్): : పార్లమెంట్ శీతాకాల సమావేశాలు సోమవారం సమావేశాలు ప్రారంభానికి ముందు పార్లమెంట్ ఆవరణలో ప్రతిపక్ష ఎంపీలు ఆందోళనకు దిగారు. అదానీ వ్యవహారంపై లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సహా విపక్ష ఎంపీలంతా నిరసనకు దిగారు. ఫ్లకార్డులను ప్రదర్శిస్తూ నినాదాలు చేశారు. అయితే, ఈ నిరసనలకు తృణమూల్ కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీ ఎంపీలు హాజరుకాలేదు. కాగా, కేంద్రంలో బీజేపీని అధికారం నుంచి దించేయాలన్న ప్రధాన లక్ష్యంతో సుమారు 24 విపక్ష పార్టీలతో ఏర్పడిన ఇండియా కూటమి బీటలు వారుతున్నది. ఇప్పటికే కూటమిలో ఉన్న విభేదాలు లోక్‌సభ ఎన్నికల్లో ప్రస్ఫుటం కాగా, ఇటీవల జరిగిన పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల తర్వాత కూటమికి నేతృత్వం వహిస్తున్న రాహుల్ గాంధీ పట్ల అందులోని పార్టీలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాయి. 'ఎన్నికల్లో విజయం సాధించి పెట్టలేని నాయకుడిని మనం ఇంకా ఎంతకాలం భరించాలి' అన్న ధోరణి ఆ పార్టీల్లో ఇటీవల అధికమైంది. ముఖ్యంగా శివసేన (యూబీటీ), టీఎంసీ, సమాజ్‌వాదీ పార్టీలు శనివారం మమత చేసిన ప్రకటనపై స్పందించాయి. పరోక్షంగా ఆమెకు మద్దతు తెలిపి, కూటమిలో నాయకత్వ మార్పు చేపట్టాలన్న సంకేతాలు ఇచ్చాయి. దానికి తోడు ఇటీవల జరిగిన మహారాష్ట్ర, హర్యానా ఎన్నికల్లో కూటమి పరాజయం, ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లో ఒకే అంశం(అదానీ అవినీతి)పై కాంగ్రెస్ కేంద్రాన్ని నిలదీయడం, అధికార పార్టీ సభను వాయిదా వేయడం తదితర అంశాలు కూటమిలోని మిగతా పార్టీలకు ఏమాత్రం రుచించడం లేదు. దీంతో కూటమికి నేతృత్వం వహిస్తున్న రాహుల్‌ను తప్పించాలని కొన్ని ప్రధాన పార్టీలు భావిస్తున్నాయి.

## గ్రూప్-2 హాల్ టికెట్ల విడుదల

హైదరాబాద్ డిసెంబర్ 9 (నిఘా న్యూస్): తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ 2024 గ్రూప్-2 హాల్ టిక్కెట్లు విడుదల అయ్యాయి. డిసెంబర్ 9 నుంచి కమిషన్ వెబ్‌సైట్‌లో హాల్ టిక్కెట్లు అందుబాటులో ఉంటాయి. గ్రూప్ -2 పరీక్షకు దరఖాస్తు చేసిన అభ్యర్థులు తెలంగాన పబ్లిక్ సర్వీస్ కమిషన్ వెబ్‌సైట్ ద్వారా అడ్మిట్ కార్డును డౌన్ లోడ్ చేసుకోవచ్చు. 2024 డిసెంబర్ 15, 16 తేదీల్లో గ్రూప్-2 పరీక్ష జరగనుంది. రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల్లో గుర్తించిన 1368 పరీక్షా కేంద్రాల్లో ఈ పరీక్ష జరగనుంది. గ్రూప్-2 సర్వీసెస్ రిక్రూట్మెంట్ పరీక్ష ఉదయం సెషన్లో ఉదయం సెషన్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పేపర్-1, పేపర్-3, సాయంత్రం సెషన్లో మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పేపర్-2, పేపర్-4 నిర్వహిస్తారు.గ్రూప్ 2 పరీక్షల ఉదయం సెషన్లో పరీక్షలు ఉదయం 08:30 గంటల నుంచి, మధ్యాహ్నం సెషన్ కోసం మధ్యాహ్నం 1:30 గంటల నుంచి అభ్యర్థులను పరీక్షా కేంద్రంలోకి అనుమతిస్తారు. ఉదయం సెషన్ కు ఉదయం 9:30 గంటలకు, మధ్యాహ్నం సెషన్ కు మధ్యాహ్నం 2:30 గంటలకు పరీక్షా కేంద్రం గేట్లను మూసివేస్తారు. గేట్లు మూసివేసిన తర్వాత పరీక్షా కేంద్రంలోకి అభ్యర్థిని అనుమతించరు. మొదటి సెషన్ పరీక్షకు ఉపయోగించిన డౌన్ లోడ్ చేసిన హాల్ టికెట్ కాపీని మిగిలిన సెషన్లకు ఉపయోగించేలా అభ్యర్థులు చూసుకోవాలి. తుది ఎంపిక ప్రక్రియ పూర్తయ్యే వరకు హాల్ టికెట్ భద్రపరుచుకోవాలి. అవసరమైనప్పుడు వాటిని చూపించాలి. తరువాత డూప్లికేట్ హాల్ టికెట్ జారీ చేయరని కమిషన్ స్పష్టం చేసింది.

## మళ్లీ రాజ్యసభకు ఆర్.కృష్ణయ్య

మొదటి పేజీ తరువాయి...

ఆర్ కృష్ణయ్యకు బీసీ సంఘాల నాయకులు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. వైసీపీ నుంచి రాజ్యసభకు ఎన్నికైన కృష్ణయ్య తన పదవీకాలం మరో నాలుగేండ్లపాటు ఉండగానే తన పదవికి ఈ ఏడాది సెప్టెంబర్ నెలలో రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ఇక 2014 అసెంబ్లీ ఎన్నికల్లో ఎల్బీ నగర్ నియోజకవర్గం నుంచి టీడీపీ తరపున పోటీ చేసి గెలుపొందారు. అనేక బీసీ ఉద్యమాలకు నాయకత్వం వహించారు. బీసీల రిజర్వేషన్లు, వారి అభివృద్ధి కోసం అనేక పోరాటాలు నిర్వహించారు.

## అదానీతో సీఎం రేవంత్‌రెడ్డి చీకటి ఒప్పందాలు

మొదటి పేజీ తరువాయి...

సభలోకి రాకుండా అడ్డుకుంటున్నారని ఆరోపించారు.సభ ఏకపక్షంగా జరిపే ప్రయత్నం చేస్తున్నారన్నారు. అదానీతో చీకటి ఒప్పందం బయటపడిరదని, మేము ప్రశ్నిస్తామని భయపడుతున్నరు అని హరీశ్‌రావు తెలిపారు. మమ్మల్ని సభలోకి రాకుండా ఎందుకు ఆపుతున్నావు రేవంత్ రెడ్డి, పార్లమెంట్‌లో రాహుల్, ప్రియాంకలు అదానీ, మోడీ బాయి బాయి అనే స్లోగన్స్ తో టీషర్ట్స్ వేసుకున్నరు. మేము ఇక్కడ అదే విధంగా మీ చీకటి ఒప్పందాన్ని ప్రశ్నిస్తే తప్పేంటి..? నువ్వు తప్పు చేసినవు కాబట్టే మేం ప్రశ్నిస్తామని మీరు భయపడుతున్నారని రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు నిప్పులు చెరిగారు.

## త్వరలో ఏపీ కేబినెట్‌లోకి నాగబాబు

మొదటి పేజీ తరువాయి...

చేయాలని కూటమి అధిష్ఠానం నిర్ణయించింది. ఈ నేపథ్యంలో ఆర్. కృష్ణయ్య పేరును బీజేపీ ఇప్పటికే ఖరారు చేయగా తాజాగా టీడీపీ నుంచి బీద మస్తాన్‌రావు, సానా సతీష్ పేర్లు ఖరారయ్యాయి. ఇటీవల బీద మస్తాన్ రావు తన రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేయగా మళ్లీ ఆ స్థానాన్ని టీడీపీ ఆయనకే కేటాయించింది. మోపిదేవి వెంకటరమణ స్థానాన్ని భర్తీ చేసేందుకు సానా సతీష్‌ను టీడీపీ అభ్యర్థిగా నిలబెట్టింది. ఈ ముగ్గురు కూటమి అభ్యర్థులు మంగళవారం నామినేషన్ వేయనున్నారు. సంఖ్యా బలం ఎక్కువగా ఉండటంతో ముగ్గురూ ఏకగ్రీవంగా ఎన్నికయ్యే అవకాశముంది.

## విశాఖ సముద్రంలో ఢీకొన్న బోట్లు

మొదటి పేజీ తరువాయి...

ఫైబర్ బోటు పై సోమవారం వేటకు వెళ్లారు. ఈ క్రమంలో ఏపీ పర్యాటక శాఖ స్పీడ్ బోటు ఒడిశాకు చెందిన ఇద్దరు పర్యాటకులతో అతి వేగంగా వెళ్లి ఫైబర్ బోటును బలంగా ఢీకొట్టింది. అప్రమత్తమైన ఆరుగురు మత్స్యకారులు వెంటనే సముద్రంలోకి దూకి సురక్షితంగా ఒడ్డుకు చేరుకున్నారు. మత్స్యకారులు ఫైబర్ బోటు కొంత మేర దెబ్బతింది.

# కేటీఆర్ చెల్లికి తెలంగాణ తల్లి రూపమా!

మొదటి పేజీ తరువాయి...



మండిపడ్డారు. తెలంగాణ తల్లి అంటే దేవతలా కాదు- మన ఇంట్లో అమ్మలా ఉండాలని తెలిపారు. తెలంగాణ తల్లి రూపంపై మాట్లాడే అర్హత బీఆర్ఎస్ కు లేదని మంత్రి కోమటి రెడ్డి అన్నారు. తెలంగాణ రాదనుకున్న సమయంలో నాలుగుకోట్ల మంది ప్రజల ఆకాంక్ష నెరవేర్చి తల్లి సోనియా గాంధీ అన్నారు. తెలంగాణ ఇచ్చిన దేవతకు శుభాకాంక్షలు తెలిపారు. ఈరోజు చరిత్రలో నిలిచి పోయిన రోజు అన్నారు. మా ముద్దు బిడ్డ శ్రీకాంతాచారి ఎల్బీనగర్ చౌరస్తాలో కాల్చుకుని జై తెలంగాణ అనే నినాదంతో నాలుగు రోజులు మృత్యువుతో పోరాటం చేసి మృతి చెందాడని అసెంబ్లీలో గుర్తు చేసుకున్నారు. ఇవాళ చరిత్రలో నిలిచిపోయే రోజు. మన ఆస్తిత్వానికి ప్రతికల్కైన వ్యవసాయం చేసుకునే తల్లిని ఇవ్వాల తెలంగాణ తల్లి రూపంలో గౌరవించుకునే సందర్భం అని మంత్రి అన్నారు. నాకు తెలంగాణ అంటే ఎక్కడ లేని అభిమానం అందుకే 11 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేశా అన్నారు. 3 సంవత్సరాలు మంత్రి పదవిని అనుభవించే అవకాశం ఉన్న రాజీనామా చేసిన తర్వాత మళ్ళీ అటు వైపు చూడలే అన్నారు. మిలియన్ మార్చ్ లో రబ్బర్ బుల్లెట్స్ తగిలినా వెనక్కి తగ్గలేదన్నారు. ఇన్ని చేసిన తర్వాత కూడా రాష్ట్రాన్ని అప్పులపాలు చేయడమే కాదు. మన తల్లిలాంటి తల్లి లేకుండా కిరీటాలతో, వజ్ర వైడుర్యాలతో ఉన్న తల్లిని తీస్తారా అని కామెంట్స్ బాధాకరం అన్నారు. తెలంగాణ తల్లి అంటే చాకలి ఐలమ్మ లాగో, మన పల్లెటూరి తల్లిలాగో ఉంటుందని భావిస్తే, ఇదేంటి ఇలా ఉందనిపించిందన్నారు. మన పోరాటాలు, ఉద్యమాలు, శ్రమ జీవులకు ప్రతీకల్కైన వ్యవసాయం చేసుకునే మన తల్లిలాగ ఉండాలని ఇవ్వాల కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నూతన తెలంగాణ తల్లిని ఆవిష్కరించిందని తెలిపారు. తెలంగాణ అంటే ఆత్మగౌరవం, స్వేచ్ఛా, చ్కైతన్యం కానీ, గత పదేండ్లలో జరిగిన సంఘటనలు మనకు మాయని మచ్చల్లా వెంటాడుతున్నయన్నారు. అందుకే, ఇప్పుడు తెలంగాణ అస్థిత్వాన్ని సరైన స్థానంలో నిలబెట్టాల్సిన అవసరం ఏర్పడిరదని తెలిపారు. ఈ క్రమంలోనే మన అస్థిత్వానికి ప్రతీకలు, నిజాయితీకి నిలువుటద్దాలు, కష్టానికి ప్రతిరూపాల్కైన వ్యవసాయం చేసుకునే స్త్రీమూర్తిని.. పోలిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించామన్నారు. తెలంగాణ తల్లి నమూన విడుదల చేయగానే.. తలపై కిరీటం లేదు, మెడలో నెక్లెస్ లేదు, వంటికి పట్టుచీర లేదు తెలంగాణ అస్థిత్వాన్ని ఆగం చేస్తున్నరని కొందరు కామెంట్స్ చేస్తున్నారని మండిపడ్డారు.మన తల్లికి కిరటం లేదు.. మన తల్లికి మెడలో నెక్లెస్ లేదు.. అచ్చ తెలంగాణ మహిళను పోలి ఉంటే ఆస్తిత్వం దెబ్బతిందా అని ప్రశ్నించారు. కిరీటం లేదని అమ్మను అమ్మ కాదంటమా? ఇదెక్కడి వాదన అని అసెంబ్లీలో కోమటి రెడ్డి మండిపడ్డారు. మంత్రిగా.. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నాయకునిగా.. నేను వాళ్లకు ఒక మాట చెప్పదల్చుకున్న అన్నారు. రాజకీయ ఎదుగుదల కోసం తెలంగాణ పేరు తొలగించుకునే అవకాశవాద పార్టీ కాదు కాంగ్రెస్ అన్నారు. ?రాజకీయాల కోసం తెలంగాణను తీసేసి బీఆర్ఎస్ అని పెట్టుకున్నవాళ్లకి తెలంగాణ గురించి మాట్లాడే న్కైతిక అర్హత లేదన్నారు. ఈ రాష్ట్రంలో పార్టీ పేరుకు ముందు తెలంగాణ అని రాసుకునే ఏకైక పార్టీ కాంగ్రెస్ అని తెలిపారు. ఇకపోతే తెలంగాణ రావడానికి కారణం సోనియాగాంధీ అని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. తెలంగాణ చిహ్నంలో మార్పు జరగలేదన్నారు. తెలంగాణ గీతాన్ని రూపొందించి అధికారికంగా ఉపయోగిస్తున్నట్లు వివరించారు. గతంలో ఉన్న విగ్రహాలు పార్టీకి సంబంధించినవని చెప్పారు. తెలంగాణ తల్లి విగ్రహం ప్రభుత్వపరంగా లేదని పేర్కొన్నారు. తెలంగాణ తల్లి విగ్రహాన్ని సచివాలయంలో ఏర్పాటు చేస్తున్నామని.. రాష్ట్ర ప్రజల భావోద్వేగాలకు అనుగుణంగా రూపకల్పన చేసినట్లు చెప్పారు. ఇటీవల వరదలు వస్తే కేంద్రం కేవలం రూ.400 కోట్లు ఇచ్చిందని విమర్శించారు. కేంద్రం నుంచి నిధుల సాధనకు అందరం కృషి చేయాలని పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. సొంత అజెండాతో తెలంగాణ తల్లి విగ్రహం చుట్టూ రాజకీయాలు చేస్తున్నారని మంత్రి సీతక్క విమర్శించారు. తమ ప్రభుత్వం రూపొందించిన విగ్రహంలో రాష్ట్ర ప్రజల అస్తిత్వం, ఆత్మగౌరవం, పోరాటం, శ్రమైక జీవనరూపం, ఆశీర్వాదం కలగలిసిన నిండ్కైన రూపముందని చెప్పారు. శాసనసభలో సీతక్క మాట్లాడారు.'తెలంగాణ తల్లి విగ్రహాన్ని మారుస్తున్నామంటూ భారాస, భాజపా నేతలు మాపై విమర్శలు చేస్తున్నారు. గత పదేళ్లలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఎక్కడ్కైనా అధికారికంగా ఆవిష్కరించారా, కేటీఆర్ సోదరికి దేవతా విగ్రహ రూపాన్ని ఇస్తే ఎలా ఉంటుందో అలా పెట్టుకొని దాన్ని రాష్ట్ర ప్రజలపై రుద్దారు. నేడు మేం తెలంగాణ బిడ్డల అస్తిత్వానికి అనుగుణంగా ఉండేలా విగ్రహాన్ని రూపొందించాం. గుండెల నిండా పాడుకునే 'జయజయహే తెలంగాణ' పాటను రాష్ట్ర గీతంగా ఏర్పాటు చేయాలనే ఆలోచన గత పాలకులకు రాలేదు. నేడు మేం చేస్తుంటే అడ్డుకుంటున్నారు. ఉద్యమ సమయంలో టీజీ అని, అధికారంలోకి వచ్చాక టీఎస్ అని మార్చారు. అప్పుడు భాజపా మాట్లాడలేదు. పార్టీ పేరులో తెలంగాణ పదాన్ని తొలగించారు. ఇప్పుడు ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పెట్టిన విగ్రహాన్ని చూస్తుంటే మా అక్కాచెల్లెళ్లను చూసినట్లే ఉంది. తెలంగాణ మహిళలు మట్టి బిడ్డలు ఆ శ్రామిక తత్వానికి ప్రతిరూపంగా రూపొందించాం అని సీతక్క అన్నారు.

## మాజీ ఎమ్మెల్యే... చెన్నమనేనికి 30 లక్షల జరిమానా

### చెన్నమనేని రమేశ్ జర్మన్ పౌరుడే.. తెలంగాణ హైకోర్టు సంచలన తీర్పు

హైదరాబాద్ డిసెంబర్ 9 (నిఘా న్యూస్): వేములవాడ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత చెన్నమనేని రమేశ్ కు తెలంగాణ హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. రమేశ్ జర్మన్ పౌరుడేనని హైకోర్టు నిర్ధారించింది. పౌరసత్వం కేసులో దాఖల్కైన పిటిషన్ ను హైకోర్టు కొట్టివేసింది. ఈ కేసులో బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్ కు రూ. 30 లక్షల జరిమానా విధించింది. రూ. 25 లక్షలు ప్రస్తుత ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు చెల్లించాలని, మరో రూ. 5 లక్షలు హైకోర్టు న్యాయసేవాధికార సంస్థకు చెల్లించాలని ధర్మాసనం ఆదేశించింది. నెలలోపు జరిమానా చెల్లించాలని స్పష్టం చేసింది.చెన్నమనేని జర్మనీ పౌరుడిగా ఉంటూ ఎమ్మెల్యేగా గెలిచారని కోర్టు తీర్పు ఇచ్చింది. తప్పుడు పత్రాలతో గత 15 ఏళ్లుగా కోర్టును తప్పుదోవ పట్టించారని వ్యాఖ్యానించింది. తప్పుడు సమాచారంతో చెన్నమనేని రమేశ్ ఎన్నికల్లో పోటీ చేశారని కాంగ్రెస్ అభ్యర్థిగా ఉన్న ఆది శ్రీనివాస్ గతంలో హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. రమేశ్ వేములవాడ నియోజకవర్గం నుంచి నాలుగుసార్లు గెలుపొందారు. 2009లో తెలుగుదేశం పార్టీ నుంచి, ఆ తర్వాత ఉపఎన్నికతో కలిపి 2010 నుంచి 2018 వరకు మూడుసార్లు విజయం సాధించారు. చట్టం ప్రకారం భారతీయ పౌరులు కాని వారు ఎన్నికల్లో పోటీ చేసేందుకు లేదా ఓటు వేసేందుకు అవకాశం లేదు. మాజీ ఎమ్మెల్యే రమేశ్ జర్మన్ పాస్‌పోర్ట్‌ను కలిగి ఉన్నారని, అది 2023 వరకు చెల్లుబాటులో ఉందని 2020లో కేంద్రం తెలంగాణ హైకోర్టుకు తెలియజేసింది. అయితే రమేశ్ తన దరఖాస్తులో వాస్తవాలను దాచిపెట్టిన కారణంగా భారతీయ పౌరసత్వాన్ని రద్దు చేస్తూ కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఇప్పటికే ఉత్తర్వులు జారీ చేసింది. రమేశ్ తప్పుడు పత్రాలతో భారత ప్రభుత్వాన్ని తప్పుదారి పట్టించారని కేంద్ర హోంమంత్రిత్వ శాఖ హైకోర్టుకు తెలిపింది. హోం మంత్రిత్వ శాఖ ఆదేశాలను సవాల్ చేస్తూ రమేశ్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జర్మన్ పాస్‌పోర్ట్ సరెండర్‌కు సంబంధించిన వివరాలను, జర్మన్ పౌరసత్వాన్ని వదులుకున్నట్లు రుజువు చేస్తూ అఫిడవిట్‌ను దాఖలు చేయమని హైకోర్టు రమేశ్ ను ఆదేశించింది. ఈ కారణంతో 2013లో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు రమేశ్ ఉపఎన్నిక విజయాన్ని రద్దు చేసింది. దీంతో రమేశ్ సుప్రీం కోర్టును ఆశ్రయించి స్టే విధించింది. స్టే అమల్లో ఉండగానే 2014, 2018 ఎన్నికల్లో చెన్నమనేని ఎన్నికల్లో పోటీ చేసి గెలిచారు.

## కబేళాలకు తరలిస్తున్న రాజన్న కోడెలు

### నిబంధనలకు విరుద్ధంగా అప్పగించినట్టు పలు ఆధారాలు

హైదరాబాద్ డిసెంబర్ 9(నిఘా న్యూస్) వేములవాడ రాజన్న ఆలయ ఈవో వినోద్ రెడ్డి ఇష్టారాజ్యంగా వ్యవహరించారు. ఆగస్టు 12న 60 కోడెలను రాంబాబు అనే వ్యక్తికి ఆలయ ఈవో అప్పగించారు. మంత్రి మెప్పు కోసం నిబంధనలకు విరుద్ధంగా కోడెలను అప్పగించినట్టు తెలుస్తోంది. దీంతో మంత్రి కొండా సురేఖ సిఫార్సుతో రాజన్న ఆలయ కోడెలు పక్కదారి పట్టాయనే ఆరోపణలు వస్తున్నాయి. ఈ అంశం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ సిఫారసుతో తెచ్చిన 60 కోడెల్లో ప్రస్తుతం 11 మాత్రమే ఉన్నాయి. మిగిలిన వాటి గురించి ఆరాతీయగా సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. సదరు గోశాల నిర్వాహకుడు వీటి రాజన్న కోడెల గురించి పొంతన లేని సమాధానాలు చెప్పడం అనుమానాలను పెంచుతోంది. గోశాల ముసుగులో గోవులను కబేళాలకు తరలిస్తున్నట్టు అతనిపై ఆరోపణలు వస్తున్నాయి. గీసుకొండ మండలం మనుగొండకు చెందిన మాదాసి రాంబాబుకు వేములవాడ రాజన్న ఆలయానికి చెందిన 60 కోడెలను ఇచ్చారు. కానీ.. అతను చెప్పిన గోశాలలో ప్రస్తుతం 11 మాత్రమే ఉన్నాయి. మిగతా గోవులను విక్రయించినట్టు ఆరోపణలు ఉన్నాయి. ఆయన గతేడాది ఫిబ్రవరి 1న తమ కుటుంబ సభ్యుల పేరుతో రాజేశ్వర సొసైటీని రిజిస్ట్రేషన్ చేయించినట్టు తెలుస్తోంది. గీసుకొండ మండలం గట్టుకిందిపల్లెలో డీబీఎం-38 సబ్ కెనాల్ పక్కన నాలుగు నెలల కిందట చిన్నపాక వేశారు. అందులోనే చిన్న గోశాల ఏర్పాటు చేశారు. తర్వాత వేములవాడ ఆలయం నుంచి 60 కోడెలను తీసుకొచ్చారు. అందులో 49 కోడెలను అమ్ముకున్నారని, విశ్వ హిందూ పరిషత్ బాధ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వరంగల్ జిల్లా గీసుకొండ మండలం అనంతారం గ్రామంలో మంద స్వామి, రాంబాబు కలిసి ఐదేళ్ల కిందట హనుమాన్ గోశాలను నిర్వహించారు. పలు ఆలయాల నుంచి గోవులను తీసుకొచ్చి సంరక్షణ పేరిట వీరు కబేళాలకు విక్రయించినట్టు ఆరోపణలు ఉన్నాయి. కబేళాలకు అమ్ముతుండగా తాము అడ్డుకుని పోలీసులకు పట్టిచ్చినట్లు బీజేపీ నేతలు చెబుతున్నారు. ఈ వ్యవహారం బయటకు రావడంతో, హనుమాన్ గోశాలను మూసివేశారు. మళ్లీ కొత్తగా గట్టుకిందిపల్లెలో గోశాల ఏర్పాటు చేసి.. దీని ద్వారా దందా కొనసాగిస్తున్నారని తెలుస్తోంది. తాను వేములవాడ నుంచి 60 కోడెలను తీసుకొచ్చింది వాస్తవమేనని గోశాల నిర్వాహకుడు రాంబాబు చెబుతున్నారు. కానీ ప్రస్తుతం తన వద్ద 11 ఉన్నాయని అంటున్నారు. తాను తీసుకొచ్చిన వాటిల్లో 26 కోడెలను తిరిగి వేములవాడలోని గోశాలలో అప్పగించానని చెబుతున్నారు. మిగతా వాటిల్లో కొన్ని చనిపోగా.. మరికొన్ని తీసుకొస్తుండగానే పారిపోయినట్లు వింత సమాధానాలు చెప్పారు.ఈ వ్యవహారం వివాదాస్పదంగా మారడంతో.. పోలీసులు దృష్టి సారించారు. 49 కోడెలను అమ్మేసినట్లు పోలీసుల విచారణలో తేలినట్లు తెలిసింది. దీనిపై విచారణ చేస్తున్నామని, రాంబాబు ఒక్కరికే 60 కోడెలను ఎలా ఇచ్చారనే విషయమై వేములవాడ ఈవోకు లెటర్ రాశామని పోలీసులు చెబుతున్నారు. ఈవో నుంచి రిప్లై వచ్చాక.. దాన్నిబట్టి చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అయితే.. ఈ వ్యవహారంలో మంత్రి సురేఖ సిఫారసు లెటర్ కీలకంగా మారింది. మంత్రి రాంబాబుకు లెటర్ ఎందుకు ఇచ్చారనే చర్చ జరుగుతోంది.



## అసెంబ్లీ గేటు వద్ద టీషర్ట్ లొల్లి!

మొదటి పేజీ తరువాయి...

అసెంబ్లీకి వెళ్తున్న బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను పోలీసులు అడ్డుకున్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను అరెస్ట్ చేసి.. పోలీస్ స్టేషన్‌కు తరలించారు. 'ఢల్లీలో అదానితో కుస్తీ.. గల్లీలో దోస్తీనా. రేవంత్ రెడ్డి ఎంత చెప్పినా వినడం లేదు. అందుకే టీషర్టులు ధరించి అసెంబ్లీలో నిరసన వ్యక్తం చేయబోతున్నాం. తెలంగాణ తల్లి మాది. కాంగ్రెస్ తల్లి మీది. బతకమ్మ తీసి.. చేయి గుర్తు పెడతారా' అని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.శాసనసభలోకి వెళ్లకుండా ప్రతిపక్ష నాయకులను అడ్డుకొని అరెస్టులు చేయడం పట్ల.. హరీష్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 'అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం. ఆదానీ దొంగ అని, అవినీతి చేసిండని రాహుల్ గాంధీ తిడితే.. రేవంత్ రెడ్డి ఇక్కడ చీకటి ఒప్పందాలు చేసుకుంటడు. అలయ్ బలయ్ చేసుకుంటడు. ఆదానీతో వేలకోట్ల రూపాయలు ఒప్పందాలు చేసుకుంటడు. ఇదెక్కడి న్యాయం' హరీష్ ప్రశ్నించారు. 'వివిధ మార్గాల్లో ప్రతిపక్షాలు నిరసనలు తెలియచేస్తుంటాయి. అడ్డుకోవడం దుర్మార్గం. అక్రమ సంబంధాలు, చీకటి ఒప్పందాలు బయట పడుతాయని ప్రతిపక్షాన్ని సభలోకి రాకుండా అడ్డుకుంటున్నారు. సభ ఏకపక్షంగా జరిపే ప్రయత్నం చేస్తున్నారు. ఆదానీతో చీకటి ఒప్పందం బయటపడిరదని, మేము ప్రశ్నిస్తామని భయపడుతున్నరు. మమ్మల్ని సభలోకి రాకుండా ఎందుకు ఆపుతున్నావు రేవంత్ రెడ్డి? పార్లమెంట్ లో రాహుల్, ప్రియాంకలు ఆదానీ, మోదీ భాయి భాయి అనే స్లోగన్స్‌తో టీషర్ట్స్ వేసుకున్నరు. మేము ఇక్కడ అదే విధంగా మీ చీకటి ఒప్పందాన్ని ప్రశ్నిస్తే తప్పేంటి.. నువ్వు తప్పు చేసినవు కాబట్టే నీకు భయం' అని హరీష్ రావు వ్యాఖ్యానించారు. దీంతో అసెంబ్లీ గేటు-2 వద్ద వారిని పోలీసులు అడ్డుకున్నారు. రేవంత్, అదానీతో కూడిన టీషర్టు ధరించడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో అక్కడ కాసేపు ఉద్రిక్తత నెలకొన్నది. ఈ నేపథ్యంలో పోలీసుల అధికారులను కేటీఆర్ నిలదీశారు. తమను ఎందుకు అడ్డుకుంటున్నారో చెప్పాలన్నారు. రేవంత్ అదానీ భాయి భాయి అంటూ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నిరసన వ్యక్తం చేశారు. ఢల్లీలో కుస్తీ.. గల్లీలో దోస్తీ, తెలంగాణ తల్లి మాది.. కాంగ్రెస్ తల్లి నీది, బతుకమ్మను తీసి చేయి గుర్తు పెట్టిందంటూ పెద్దపెట్టున నినాదాలు చేశారు. ఈ క్రమంలో కేటీఆర్, హరీశ్ రావు, కవిత, సబితా ఇంద్రారెడ్డితోపాటు పార్టీ ప్రజాప్రతినిధులు అరెస్టు చేసి పోలీసు వ్యానుల్లో అక్కడి నుంచి తరలించారు.

## కుటుంబం కోసమే ఆలోచించిన....

# బీఆర్ఎస్ ప్రభుత్వం

మొదటి పేజీ తరువాయి...

అందెశ్రీని సీఎం సన్మానించారు.గుండుపూసలు, హారం, ముక్కుపుడక, ఆకుపచ్చ చీర, కడియాలు, మెట్టెలతో పాటు చాకలి ఐలమ్మ, సమ్మక్క-సారక్క పోరాట స్ఫూర్తితో తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపొందించారు. వరి, జొన్న, సజ్జలు, మొక్కజొన్న కంకులు తెలంగాణ తల్లి చేతిలో పొందుపరిచారు. తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు పెద్ద ఎత్తున ప్రజలు హాజరయ్యారు. సచివాలయం, ట్యాంక్ బండ్ పరిసరాలు జనసముద్రంగా మారాయి. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ ఈ రోజు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే రోజు అని అన్నారు. సోనియా జన్మదినం రోజే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ప్రకటన వచ్చిందని గుర్తు చేశారు. ఇందిరమ్మ రాజ్యం తీసుకొచ్చేందుకు అంతా కలిసి పోరాడామని అన్నారు. కాంగ్రెస్ వచ్చాక తెలంగాణ ప్రజలకు స్వేచ్ఛ లభించిందన్నారు. డిసెంబర్ 9 తెలంగాణ ప్రజలకు ఇష్టమైన రోజని, కృష్ణా, గోదావరి నదులు హైదరాబాద్‌లో ప్రవహించినట్లు ఉందన్నారు. ఈరోజు తెలంగాణ తల్లిని ప్రతిష్ఠించుకోవడం మన అదృష్టమని, తెలంగాణ వారికి ఎన్నో అవమానాలు ఎదురయ్యాయని అన్నారు. గతంలో ఒక పార్టీ కేవలం తమ కుటుంబం కోసమే ఆలోచించిందన్నారు. గతంలో ఒక పార్టీ కేవలం తమ కుటుంబం కోసమే ఆలోచించిందని, మా పార్టీ మాత్రం ప్రజల కోసం ఆలోచిస్తుందన్నారు. యావత్ తెలంగాణ మొత్తం పండగ చేసుకునే పర్వదినం డిసెంబర్ 9గా అభివర్ణించారు. రాష్ట్రంలో ప్రజా సంక్షేమ పథకాలు చేపట్టి మొదటి ఏడాదిని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేసుకుందని, తెలంగాణ తల్లి విగ్రహాన్ని సచివాలయంలో ఏర్పాటు చేసుకోవడం మనందరికీ గర్వకారణమన్నారు. ఉమ్మడి రాష్ట్రం సమయంలో తెలంగాణ సంస్కృతిని అవహేళన చేశారని, నేడు మన సంస్కృతి సాంప్రదాయాలు చాటి చెప్పేలా తెలంగాణ తల్లిని ఏర్పాటు చేసుకున్నామన్నారు. గత పాలకులు కుటుంబం గురించి ఆలోచించారే కానీ యావత్ తెలంగాణ గర్వించేలా తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించాలన్న ఆలోచనకు నోచుకోలేదంటూ బీఆర్ఎస్ లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. తాను తెలంగాణ తల్లిని చూసిన సమయంలో తన తల్లిని చూసిన భావన



కలిగిందని, అదే భావన యావత్ తెలంగాణ కలిగే విధంగా తెలంగాణ తల్లిని రూపొందించినట్లు తెలిపారు. తెలంగాణ అంటేనే కవులు, కళాకారులకు పుట్టినిల్లని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా తాము 'టీఎస్'ను 'టీజీ'గా మార్చామని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఉద్యమం ఉవ్వెత్తున ఉన్న రోజుల్లో అందరూ 'టీజీ' అని రాసుకున్నారని గుర్తు చేశారు. కానీ గత ప్రభుత్వం 'టీఎస్' అని తెలంగాణ ప్రజల మనోభావాలను దెబ్బతీసిందన్నారు. తెలంగాణ ఉద్యమం సమయంలో ప్రతిచోట 'జయ జయహే తెలంగాణ' వినిపించేదని, కానీ రాష్ట్రం వచ్చాక ఆ గేయానికి గౌరవం దక్కలేదని విమర్శించారు. అందుకే తాము ఈ గీతాన్ని రాష్ట్ర గీతంగా ప్రకటించామన్నారు. తెలంగాణ పదేళ్ల పాటు వివక్షకు గురైందన్నారు. ఎందరో కవులు, కళాకారులు ఉద్యమానికి ఊపిరి లూదారని, వారిని గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. సంక్షోభంలో ఉన్న రాష్ట్రాన్ని తాము సంక్షేమం వైపు నడిపిస్తున్నామన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన సమయంలో ఎందరో కవులు, కళాకారులు, రచయితలు వారి పాటలతో యావత్ తెలంగాణ యువతను చ్కైతన్యపరిచి ఉద్యమం వైపు సాగించడంతోనే తెలంగాణ సాధ్యమైందని సీఎం అన్నారు. తెలంగాణ కోసం గొప్ప కవులు, కళాకారులు కృషి చేశారని, వారిని సన్మానించుకోవడం సత్కరించుకోవడం మన బాధ్యతగా సీఎం పేర్కొన్నారు.వారిలో గూడా అంజయ్య, గద్దరన్న, బండి యాదగిరి, గోరటి వెంకన్న, సుద్దాల అశోక్ తేజ, పాశం యాదగిరి, యాదగిరి రావులకు ఫ్యూచర్స్ సిటీలో 300 గజాల స్థలము, ప్రభుత్వం నుండి కోటి రూపాయల ఆర్థిక సాయం, తామర పత్రాన్ని కూడా అందజేస్తున్నట్లు సీఎం బహిరంగ సభ సాక్షిగా ప్రకటించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క్ మాట్లాడుతూ పదేళ్లలో బీఆర్ఎస్ అప్పులకుప్పగా మార్చిందని దుయ్యబట్టారు. ఇందిరమ్మ రాజ్యం తీసుకొచ్చేందుకు అంతా కలిసి పోరాడామని, కాంగ్రెస్ వచ్చిన తర్వాతే రాష్ట్ర ప్రజలకు ఎంతగానో స్వేచ్ఛ లభించిందన్నారు. ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్ అందించామని, అలాగే రూ.21 వేల కోట్ల రైతు రుణమాఫీ చేసిన ఘటన కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు. బీఆర్ఎస్ చేసిన అప్పులకు రూ.64 వేలకోట్ల వడ్డీ చెల్లించామని, ఇకపై ప్రతిఏటా డిసెంబర్ 9న తెలంగాణ తల్లి ఉత్సవాలు నిర్వహించనున్నట్లు భట్టి తెలిపారు. ఇప్పటివరకు ఎవరూ తెలంగాణ తల్లి విగ్రహాన్ని పెట్టలేదని, తొలిసారి తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేశామన్నారు. అనంతరం ప్రజాపాలన విజయోత్సవాల ముగింపు సందర్భంగా ఏర్పాటు చేసిన డ్రోన్ షో ప్రజలను ఆకట్టుకుంది. ఈ డ్రోన్ షో ద్వారా ప్రభుత్వం ఏడాది కాలంలో ప్రవేశపెట్టిన పథకాలు ప్రతిబింబించేలా ఏర్పాటు చేయడం విశేషం. ప్రజా పాలన ముగింపు ఉత్సవాల సందర్భంగా ట్యాంక్ బండ్ పరిసర ప్రాంతాలన్నీ జనసంద్రంగా మారాయి. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసులు గట్టి భద్రతా చర్యలు చేపట్టారు.



దోబుకూర మోజెస్ కుమార్, విజయ కుమారి పుత్రుడు మహిమ సుంషిల వివాహం కాకినాడలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రముఖులు ఏ విజయ్ ఆనంద్ సమర్పణ కుమారి తదితరులు పాల్గొన్నారు.

*-కాకినాడ, డిసెంబర్ 9 (నిఘా న్యూస్):*

## ఆర్ పి ఆర్ బ్రెడ్ ఫ్యాక్టరీలో...

### ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు




**ప్రొద్దుటూరం, డిసెంబర్ 9 (నిఘా న్యూస్):** స్థానిక శ్రీనివాస్ నగర్ ఏరియాలోని ఆర్ పి ఆర్ బ్రెడ్ ఫ్యాక్టరీలో సోమవారం ప్రొద్దుటూరు ఫుడ్ సేఫ్టీ అధికారి హరిత తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో భాగంగా, ఫ్యాక్టరీలో విక్రయిస్తున్న వివిధ రకాల బ్రెడ్డు, బిస్కెట్, వివిధ రకాల ఆహార పదార్థాలలో వాటిని అనుమానిత కల్తీనూనెతో చేశారని భావించి, కొన్ని రసాయనాలు కలుపుతున్నట్లు అనుమానంతో శాంపిల్స్ సేకరించారు. ఈ సందర్భంగా అధికారి హరిత, మాట్లాడుతూ శాంపిల్స్ సేకరించి ల్యాబ్‌కు పంపిస్తున్నట్టు తెలిపారు. నివేదిక వచ్చిన తర్వాత చట్టపరమైన చర్యలతో పాటు అవసరమైతే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ఆహార పదార్థాలను కల్తీచేసి అమ్మితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. కల్తీ ఆహార పదార్థాలు అమ్మినట్లు ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు.

## లిఫ్ట్ ఇరిగేషన్ పై విద్యార్థులకు అవగాహన




**ప్రొద్దుటూరు, డిసెంబర్ 9 (నిఘా న్యూస్):** మండలంలోని లింగాపురం గ్రామంలో వున్న సాయి రాజేశ్వరి ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం బి.టెక్ సివిల్ విద్యార్థులకు "లిఫ్ట్ ఇరిగేషన్" అనే అంశం పైన ఐఎస్టిఈ సమన్వయముతో సివిల్ డిపార్ట్మెంట్ వారు సెమినార్ సివిల్ హెచ్.ఓ.డి సురేష్ బాబు, అసిస్టెంట్ ప్రొఫెసర్ నాగరాజు చే సెమినార్ నిర్వహించారు. సెమినార్ లో సివిల్ హెచ్.ఓ.డి మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో నీటి అవసరాలు, డిమాండ్, సరఫరా గురించి చెబుతూ భవిష్యత్తు తరాలకు నీటిని ఆదా చేయడము, లిఫ్ట్ ఇరిగేషన్ లోని వివిధ పద్దతులను గురించి వివరంగా తెలియపరిచారు. చైర్మన్ బసిరెడ్డి రాజేశ్వర రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీరకుమార్ రెడ్డి, కరస్పాడెంట్ వీరకళ్యాణ్ రెడ్డి ఇటువంటి సెమినార్లను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ పాండురంగన్ రవి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ వెంకటేశ్వర రెడ్డి, హెచ్.ఓ.డిలు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఆర్డీవో సమక్షంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే



**మనోహరాబాద్, డిసెంబర్ 9 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన కార్యక్రమాన్ని మెదక్ జిల్లా మనోహరబాద్ మండలం జీడిపల్లి గ్రామంలో తూప్రాన్ ఆర్డీవో జయచంద్ర రెడ్డి పర్యవేక్షణలో ఇండ్ల సర్వే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందిరమ్మ ఇండ్లకు మొబైల్ యాప్ వినియోగంలో సాంకేతిక ఇబ్బందులు వున్నాయా, లేక ఇతర సమస్యలు ఉన్నాయా, అని ఆర్డీవో జయచంద్ర రెడ్డి పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్ల యాప్ లో సరైన విధంగా సర్వే నిర్వహించి సమాచారం పొందుపర్చాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మనోహరాబాద్ ఎంపీడీవో, ఎంపీఓ, గ్రామ పంచాయతీ సెక్రేటరీ పాల్గొన్నారు.

## వలిగొండలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



**వలిగొండ, డిసెంబర్ 9 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అదినేత్రి సోనియాగాంధీ పుట్టినరోజు సందర్భంగా వలిగొండ మండల కేంద్రంలో కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. ఘనంగా జన్మదిన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాశం సత్తిరెడ్డి, కంకల కిష్టయ్య, గరిసే రవి, బత్తిని లింగయ్య, పబ్బు ఉపేందర్ బోస్, పలుసం సతీష్,కాసుల వెంకన్న, పబ్బు సురేందర్, చెరుకు శివయ్య, బత్తిని నగేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



ఉప్పల్ డిసెంబర్ 9 (నిఘా న్యూస్): తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన తల్లి సోనియమ్మ జన్మదిన వేడుకలు ఉప్పల్ సర్వే ఆఫ్ ఇండియా ఇందిరా గాంధీ విగ్రహం వద్ద ఘనంగా జరిగాయి. ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన వేడుకలకు ఉప్పల్ కాంగ్రెస్ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి విచ్చేశారు. సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఉప్పల్ కార్పొరేటర్ రజిత రెడ్డి, టీపీసీసీ ప్రతినిధి తౌఫిక్, కంది ఆగిరెడ్డి, బొపన్నపల్లి సుధాకర్ రెడ్డి ,గణేష్ నాయక్ ,బజారు జగన్నాథ్ గౌడ్, తెల్కల మోహన్ రెడ్డి, రావుల శ్రీనివాస్ గౌడ్ లూకాస్ జలీల్ పాష మురళి ముదిరాజ్, గరిక సుధాకర్, పాశికంటి నాగరాజ్, డివిజన్ అధ్యక్షులు గుల్కలపల్లి రాజేష్ ముదిరాజ్, బాకారం లక్ష్మణ్, రఫీక్ విజయ్, ఈగ అంజయ్య దేవి రెడ్డి ఆగం రెడ్డి,గణేష్ నాయక్, కిషన్ నాయక్,పల్లె రమేష్ గౌడ్, రాము గౌడ్, తదితరులతో కలిసి పలు కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కరిపే శంకర్ వల్లపు శ్రీకాంత్ యాదవ్ ఉపేందర్ రెడ్డి ,దేవి రెడ్డి, సల్ల ప్రభాకర్ రెడ్డి ,మంద మురళి కృష్ణ రెడ్డి, సుంకు శేఖర్ రెడ్డి, సందీప్, వెంకటేష్ సెట్, కంచమిది శ్రీనివాస్, ఖజా మౌలానా, ఆఫ్జాల్,జిత్తు, కారేపే అనీల్, నాగు నాయక్, మల్లికార్జున, భాస్కర్ రెడ్డి, చింతకింది శ్రీనివాస్,భాస్కర్,మహేందర్,మంచాల రఘు, నల్లవెల్లి మహేందర్, అశోక్, పస్తాం శ్రీరాములు,తూర్పటి జంగయ్య, కిరణ్,మురళి ముదిరాజ్, లక్షినారాయణ, రవి కుమార్, రామారావు,నవకాంత్ రెడ్డి, రఘువేంద్ర ప్రసాద్ జావీద్,సాల్మన్, సాయికిరణ్, నర్సింగ్ రావు, మహిళా అధ్యక్షురాలు అమరేశ్వరి సంధ్యారాణి, సుశీల బాలమణి, సమతా గాయిత్రి, వెంగ శోభ అంబికా, సుశీల గీత తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజల స్వప్నం సాకారం చేసిన తల్లి

### గ్రేటర్ కాంగ్రెస్ నాయకులు నెమలి అనిల్ కుమార్



**మల్లాపూర్, డిసెంబర్ 9 (నిఘా న్యూస్):** స్వరాష్ట్ర ప్రదాత, స్వరాష్ట్ర కాంక్ష నెరవేర్చి, నాలుగు కోట్ల మంది తెలంగాణ ప్రజల స్వప్నం సాకారం చేసిన తల్లి సోనియా గాంధీ అని గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ అన్నారు. సోమవారం సోనియా గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని మల్లాపూర్ డివిజన్ లోని ఎలిఫెంట్ సర్కిల్ వద్ద,మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అశోక్ నగర్ లో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ ఉపాధ్యక్షులు మొసలి శ్రీనివాస్ రెడ్డి, మల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు జోష్ విక్టర్ ల ఆధ్వర్యంలో నిర్వహించిన జన్మదిన వేడుకల్లో గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నెమలి అనిల్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ ప్రదాత సోనియాగాంధీ చొరవతో, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రకటన చేసిన ఈరోజు తెలంగాణ సమాజం మరిచిపోలేని రోజు అని పేర్కొన్నారు. దశాబ్దాల పాటు తెలంగాణ ప్రాంతానికి జరిగిన అన్యాయాన్ని గుర్తించి, వేలాదిమంది తెలంగాణ అమరవీరుల బలిదానాలకు చలించి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను ముందుకు సాగించిన సోనియా గాంధీ, ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుతో ఆంధ్ర రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ నష్టపోతుందని తెలిసినా తన దృఢ నిర్ణయానికి కట్టుబడి తెలంగాణ రాష్ట్రాన్ని ప్రసాదించారని వెల్లడించారు. ఈ కార్యక్రమాల్లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు,సేవాదళ్,మైనారిటీ, ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ సెల్, మహిళా, ఎన్ ఎస్ యు ఐ, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# మల్కాజిగిరి లో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

### శుభాకాంక్షలు తెలిపిన మైనంపల్లి హనుమంతరావు



**మల్కాజిగిరి, డిసెంబర్ 9 (నిఘా న్యూస్):** కాంగ్రెస్ పార్టీ నాయకురాలు సోనియా గాంధీ పుట్టిన రోజు సందర్భంగా మల్కాజిగిరి చౌరస్తాలో బీ బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. సోమవారం నాటి కార్యక్రమానికి మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ముఖ్య అతిధిగా హాజరై కేక్ కటింగ్ చేసి సానియా గాంధీకి శుభాకాంక్షలు ప్రకటించారు. అనంతరం కొత్తగా నియమితులైన యూత్ కాంగ్రెస్ కమిటీ సభ్యులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ నాయకులు బీకే శ్రీనివాస్ పిట్టల శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జీడి చరణ్ జిత్ గౌడ్, రాందాస్ సంతోష్ ముదిరాజ్, బాబు, సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు సంపత్ గౌడ్, వినోద్ యాదవ్, వైనాలా ప్రవీణ్, ఉమేష్ సింగ్, సానాది శంకర్, సయ్యద్ మబ్బు,ఫరీద్, ఫారూఖ్,ప్రభ,రోజా రమణి, శారద సిరిగిరి రాజు,కుమార్, పిట్టల నాగరాజు రామచందర్, చెన్నారెడ్డి, శ్రీరామ్, ఇస్తారి, బాలరాజు యాదవ్, ఆగమయ్య, కుట్టి శీను, ఆశ, సత్యమూర్తి, బ్రమయ్య, పరమేష్, తదితరులు పాల్గొన్నారు.

# దుకాణాల్లో డస్ట్ బిన్ లు లేకపోతే జరిమానా తప్పదు




**కాప్రా, డిసెంబర్ 9 (నిఘా న్యూస్):** జిహెచ్ఎంసి కాప్రా సర్కిల్ పట్టణ పారిశుధ్యం మెరుగు పరచడంలో భాగంగా జిహెచ్ఎంసి అధికారులు వినూత్నమైన విధానంతో ముందుకు వెళ్తున్నారు. ఇందులో భాగంగా రోడ్ల పక్కన వ్యాపారం చేసుకుంటున్న చిరు వ్యాపారస్తుల నుండి చెత్త రోడ్లపై చేయడానికి అవకాశం ఉన్న .ప్రతి పాన్ షాప్, టీ స్టాల్ టిఫిన్ సెంటర్లు, జ్యూస్ బండ్లు షాపుల వారు, గప్ చుప్ అమ్మే వ్యాపారస్తులు వైన్ షాపుల వద్ద వాటర్ బాటిల్స్ ,వాటర్ ప్యాకెట్స్ మిర్చి బజ్జీలు అమ్ముకునే స్థలాల వద్ద మైక్ ద్వారా కస్టమర్లకు అవగాహన కల్పిస్తూ హెచ్చరికలు జారీ చేస్తున్నారు. ఇందులో భాగంగా షాపు యజమాని సరిపడా డస్ట్ బిన్లను ఏర్పాటు చేసుకోవాలని లేనియెడల జరిమానా విధించబడునని కస్టమర్లు ఎలాంటి వ్యర్థాలను అనగా టీ కప్పులు, పాన్ పరాగ్ ,గుట్కా ప్లాస్టిక్ వాటర్ బాటిల్స్ ,వాడిన వాడి పడేసే సిగరెట్ డబ్బాలు ,అగ్గిపెట్టెలు ప్లాస్టిక్ గ్లాసులు, థర్మకోల్ ప్లేట్లు, కప్పులు ,సంబంధిత వ్యాపార స్థలాలలో ఏర్పాటుచేసిన డస్ట్ బిన్ లో మాత్రమే వేయాలని ,ఇలాంటి వ్యర్థాలను రోడ్లపై వేసినట్లైతే వంద రూపాయల నుండి 500 రూపాయలు పెనాల్టీ విధించబడునని కాప్రా జిహెచ్ఎంసి అధికారులు తెలియజేస్తున్నారు. షాపు యజమాని అందుకు తగిన డస్ట్ బిన్ లను ఏర్పాటు చేసుకొనిచో జరిమానా విధించబడునని డిప్యూటీ కమిషనర్ కాప్రా తెలియజేశారు. ఈ వినూత్న కార్యక్రమంలో కాప్రా సర్కిల్ హెల్త్ అండ్ శానిటేషన్ విభాగం సెక్షన్ హెడ్ ప్రశాంత్ శానిటరీ సూపర్వైజర్ సుదర్శన్ ,జవాన్ అశోక్, కృష్ణ, ఎస్ఎఫ్ఏ మంజుల ,శిరీష, అశ్విని ప్రసాద్, అరవింద్ పాల్గొన్నారు.

# వర్షాల తరువాతే కోతలు, నూర్పులు చేయాలి

### జిల్లాలో 11, 12 తేదీల్లో వర్షాలు కురిసే అవకాశం లిరైతులకు జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి



**శ్రీకాకుళం, డిసెంబర్ 9 (నిఘా న్యూస్):** ఈ నెల 12వ తేదీ తర్వాతే వరి కోతలు, నూర్పులు చేయాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ రైతులను కోరారు. జిల్లాలో తుఫాను బే ఆఫ్ బెంగాల్ లోని తమిళనాడు నుండి ఆంధ్రప్రదేశ్ కు ఈ నెల 11, 12 తేదీల్లో వర్షాలు వచ్చే అవకాశాలు ఉన్నట్లు పేర్కొన్నారు. సోమవారం జిల్లా పరిషత్ లో జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ తో కలసి ఆయన విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి పంట ముందుగా జరిగి కుప్పలు వేసి ఉంటే ఈ 12వ తేదీ తర్వాత నూర్పులు చేయవచ్చని రైతులను కోరారు. కోతలు కోసేవి ఉంటే వెంటనే కుప్పలు వెంటనే వేసుకోవాలని తెలిపారు. ధాన్యం నూర్చి కళ్ళాల్లో సిద్ధంగా ఉన్నట్లు తెలియజేస్తే ధాన్యం సేకరణకు మిషనరీ, మిల్లర్లు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. 54 వేల టన్నులు ధాన్యం సేకరణకు క్షేత్రస్థాయిలో ఉన్నట్లు వెల్లడించారు. రైతులు 11, 12 తేదీల్లో పంటలు కోయరాదని, నూర్పులు చేపట్టరాదని రైతులను కోరారు. పది వేల టన్నులు ధాన్యం రెండు రోజుల్లో వస్తుందని అంచనా ఉన్నట్టు చెప్పారు. 64 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనాల్సి ఉందన్నారు. రెండు రోజుల్లో మన వద్ద ఉన్న మిషనరీ, వాహనాలు, బస్తాలుతోను, మిల్లర్ల కెపాసిటీతో 30 వేల టన్నులు కొనుగోలు చేయవచ్చన్నారు. ఒక రోజులో 15 వేల టన్నులు ధాన్యం కొనుగోలు చేయవచ్చని తెలిపారు. మరో 34 వేల టన్నులు ధాన్యం ఉంటుందని, ఆ ధాన్యాన్ని సురక్షితమైన ప్రదేశాలకు తరలించాలని రైతులను ఆయన కోరారు. ఎక్కడైతే సురక్షితమైన ప్రదేశాలకు ఉండవో అలాంటి వారికి డిజాస్టర్ మేనేజ్ మెంట్ వద్ద ఉన్న నిదులు, పౌర సరఫరాల శాఖ నుండి టార్పాలిన్లు కొనుగోలు చేసి పిపిసి కేంద్రాల ద్వారా సరఫరా చేసేందుకు చర్యలు చేపడతామన్నారు. కుప్పలుగా ఉన్న వరి చేనులను అలాగే ఉంచాలని 12 తర్వాత మాత్రమే నూర్చుకోవాలని రైతులను కోరారు. రైతులకు టార్పాలిన్స్ లేవని పిపిసి కేంద్రాలకు తెలియజేయాలన్నారు. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి జిల్లాలో పర్యటిస్తారన్నారు.



విశ్రాంత జ్యుడీషియల్ అధికారి వివేకావతి (80) జన్మదిన వేడుకలు రిటైర్డ్ జిల్లా జడ్జి కె.వి.విజయ్ కుమార్ నేతృత్వంలో నగరంలోని ప్రముఖ హోటల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ లో సుదీర్ఘకాలం సేవలందించిన విశ్రాంత పాలన అధికారి కె.విజయనందం, రెవరెండ్ పాస్టర్ డాక్టర్.జి.మోజెస్ తదితరులు పాల్గొన్నారు.

*-హైదరాబాద్, డిసెంబర్ 9 (నిఘా న్యూస్):*

## నెహ్రూ నగర్ రైల్వే లైన్ వెంట పేరుక పోయిన చెత్త

### ఎమ్మెల్యే జోక్యంతో శుభ్రం చేసిన అధికారులు



**మల్కాజిగిరి, డిసెంబర్ 9 (నిఘా న్యూస్):** గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని ఇందిరా నెహ్రు నగర్ లో రైల్వే ట్రాక్ ఇరువైపుల పేరుక పోయిన చెత్త, చెట్ల కొమ్ముల తొలగింపు పనులను సోమవారం స్థానిక కార్పొరేటర్ మేకల సునీత యాదవ్ జిహెచ్ఎంసి ఏఎంహెచ్ ఓ మంజుల రైల్వే అధికారులు మల్లికార్జున్ రైల్వే కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ గత కొంతకాలంగా ఇందిరా నెహ్రు నగర్ లో ఉన్న రైల్వే ట్రాక్ ఇరువైపులా చెత్త పేరుకుపోయి క్రిమి కీటకాలకు అండగా మారిందన్నారు. దానివల్ల పరిసర ప్రాంతాలు నివాసముంటున్న ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నరని, రైల్వే అధికారులకు ఫిర్యాదు చేయడంతో వారు సోమవారం సిబ్బందితో వచ్చి జెసిపి ద్వారా రైల్వే ట్రాక్ ఇరువైపుల ఉన్న చెత్త చెట్ల కొమ్మలను సైతం తొలగించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మేకల రాము యాదవ్, పారిశుద్ధ్య జవాన్ అలీ రైల్వే అధికారులు ఉన్నారు.

## నాచారంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



**నాచారం, డిసెంబర్ 9 (నిఘా న్యూస్):** 60 ఏళ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన సోనియాగాంధీ 78వ జన్మదిన సందర్భంగా సోమవారం నాచారంలో ఘనంగా జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి సంబరాలు జరుపుకున్నారు. కేక్ కట్ చేసి, జన్మదిన వేడుకలు జరిపి పండ్లు పంపిణీ చేశారు. డివిజన్ కాంగ్రెస్ నాయకులు అందరూ కలిసి జన్మదిన వేడుకలను విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర లేబర్ సెల్ వైస్ చైర్మన్, మేడ్చల్ జిల్లా ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు వి ఎస్ ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన ఘనత సోనియా గాంధీకే దక్కుతుందన్నారు. ప్రతీ పేదోడికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు. నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన సోనియా గాంధీని తెలంగాణ ప్రజలు ఎప్పుడు మర్చిపోరని పేర్కొన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు శ్రీకాంత్ గౌడ్, మహంకాళి దేవాలయం చైర్మన్ కృష్ణారెడ్డి, మావిడాల రాజిరెడ్డి, హెచ్. ఆర్. మోహన్, మెతుకు శ్రీనివాస్ రెడ్డి, బి.ఎస్.టి.శ్రీనివాస్ రెడ్డి, సంతోష్ రెడ్డి, ఈసుప్, ప్రవీణ్, మహిళా అధ్యక్షురాలు ఉమ, షెరీఫ్, రఘు, రమేష్ గౌడ్,అస్వద్ దామరెడ్డి, బాలరాజు గౌడ్, క్రిష్ణా యాదవ్, చందు, భారతమ్మ, విజయ, నూతనగంటి రాజు, కుద్దుష్, తుంగ తిరుపతి, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

## చౌటుప్పల్ బిజెపిలో సంస్థాగత ఎన్నికల పర్వం



**చౌటుప్పల్, డిసెంబర్ 9 (నిఘా న్యూస్):** చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో మునుగోడు నియోజకవర్గంలోని వివిధ మండలాల అధ్యక్షులు, సంస్థాగత ఎన్నికల అధికారులతో కలిపి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు డా. గంగిడి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గంలోని ఏడు మండలాలు రెండు మున్సిపాలిటీలోని 307 పోలింగ్ బూతులలో బూత్ కమిటీల ఎన్నిక నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా సంస్థగత ఎన్నికల అధికారి కట్ట సుధాకర్ రెడ్డి, నల్లగొండ జిల్లా బిజెపి అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనూరు వీరారెడ్డి, మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల బిక్షం గౌడ్, జక్కలి రాజు, జాయింట్ కన్వీనర్ కాసాల జనార్ధన్ రెడ్డి, రమణగోని శంకర్, గుజ్జుల సురేందర్ రెడ్డి, బత్తుల జంగయ్య గౌడ్, ఆలె చిరంజీవి, దర్శనం వేణు, బొడిగె అశోక్, కోమటి వీరేశం, పిట్టల శ్రీనివాస్, సోమ నరసింహ బచ్చనబోయిన దేవేందర్, కైరం కొండ అశోక్ కంచర్ల గోవర్ధన్ రెడ్డి, చినుకని మల్లేష్ యాదవ్, పెంబర్ల జానయ్య, పందుల సత్యం, ముదిగొండ ఆంజనేయులు, దాచేపల్లి నరసింహ గుప్తా, పి.రాజేందర్ నాయక్, రావుల ఎల్లప్ప, బిక్షపతి, పబ్బు వంశీ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు తరలిన ఎమ్మెల్యే



**చిలుకానగర్, డిసెంబర్ 9 (నిఘా న్యూస్):** గండి మైసమ్మ లో టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేతుల మీదుగా జిల్లా పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవం, తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి తో కలిసి నియోజకవర్గ కార్పొరేటర్లు బన్నాల గీత, పన్నాల దేవేందర్ రెడ్డి, జరిపోతుల ప్రభుదాస్, బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ సీనియర్ నాయకులు ఎదుల్ల కొండల్ రెడ్డి , పసుల ప్రభాకర్ రెడ్డి, మెదల మల్లికార్జున్ గౌడ్, బాబు యాదవ్, కిషోర్ తదితరులు తరలి వెళ్లారు.

## ఇల్లందులో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



**ఇల్లందు, డిసెంబర్ 9 (నిఘా న్యూస్):** ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య ఆదేశాల మేరకు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల మధ్య కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మడుగు సాంబమూర్తి మాట్లాడుతూ నాలుగున్నర కోట్ల ప్రజల చిరుకాల ఆంక్ష మేరకు తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియా గాంధీకి ప్రతి ఒక్కరు రుణపడి ఉంటామన్నారు. తెలంగాణ రాష్ట్ర కలని సహకారం చేసిన రాష్ట్ర ప్రదాత అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పులి సైదులు పాయం స్వాతి ఎదలపల్లి అనసూర్య. వంగూరి నాగమ్మ. మహిళా నాయకురాలు మోకాళ వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ తడ్కల్ నూతన కార్యవర్గం

### ఎమ్మార్పీఎస్ అధ్యక్షులుగా లాల్ కుమార్



**నారాయణఖేడ్, డిసెంబర్ 9 (నిఘా న్యూస్):** నారాయణఖేడ్ డిసెంబర్ 9 (నిఘా న్యూస్)నియోజకవర్గంలోని కంగ్టి మండల పరిధిలోని తడ్కల్ క్లస్టర్ లో అంబేద్కర్ భవనంలో ఎమ్మార్పీఎస్ కార్యవర్గ సమావేశం సోమవారం నిర్వహించారు. తడ్కల్ క్లస్టర్ ఎంఆర్పిఎస్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నిక నిర్వహించడం జరిగింది.ఎమ్మార్పీఎస్ నారాయణ ఖేడ్ కన్వీనర్ అలిగే జీవన్ ఆధ్వర్యంలో తడ్కల్ క్లస్టర్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షునిగా లాల్ కుమార్ మాదిగ, ఉపాధ్యక్షులు, బాన్సువాడ సాయిలు మాదిగ,ఎర్రోళ్ల అంజయ్య మాదిగ, ప్రధాన కార్యదర్శిగా లింగోల యాదయ్య మాదిగ, కార్యదర్శిలు చిలుక గంగారాం,భాస్కర్,మనోహర్,ఏసన్న నియమించారు. ఎమ్మార్పీఎస్ కమిటీ సభ్యులుగా విజయ్, సాయిలు, రాజు,నవీన్,సాయిలు,రవి,మల్లయ్య,యేసు,భాస్కర్,పవన్ కుమార్, శరణప్ప, యాదయ్య, ఎన్నికయ్యారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నారాయణఖేడ్ కన్వీనర్ అలిగే జీవన్ మాట్లాడుతూ నారాయణఖేడ్ నియోజకవర్గం లోని అన్ని మండలాల పరిధిలోని అన్ని గ్రామాలలో ఎమ్మార్పీఎస్ అధ్యక్షులుగా బలోపేతం కోసం కృషి చేస్తానని తెలిపారు.

## గుండ్ల పోచంపల్లి లో సోనియాగాంధీ జన్మదిన వేడుకలు



**మేడ్చల్, డిసెంబర్ 9 (నిఘా న్యూస్):** ఏఐసీసీ అగ్రనేత సోనియా గాంధీ పుట్టినరోజు సందర్భంగా గుండ్ల పోచంపల్లి మున్సిపల్ కార్యాలయం దగ్గర మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షులు సాయిపేట శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోనియా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ సర్పంచ్ లు ఈశ్వర్, రవీందర్ గౌడ్ నరేందర్ రెడ్డి, క్రిష్ణారెడ్డి,మున్సిపల్ వైస్ చైర్మన్ ప్రభాకర్,కౌన్సిలర్ లు శ్రీనివాస్ రెడ్డి, సుధాకర్, ఫిలఫ్స్,వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లేష్ ముదిరాజ్ భాస్కర్ మాధవరెడ్డి శ్రీనివాస్ ఉదయగౌడ్ మల్లేష్ మధుసూదన్ రెడ్డి, రమేష్ నాగభూషణం చారి, షబ్బీర్, సూరి, గౌస్ ఖాన్,రాజేందర్ ముదిరాజ్, సీనియర్ నాయకులు యాదయ్య అగ్రికల్చర్ డైరెక్టర్ శ్రీనివాస్, శ్రీకాంత్ ముదిరాజ్, శివ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## గాంధీభవన్ లో రక్తదాన శిబిరం



**హైదరాబాద్, డిసెంబర్ 9 (నిఘా న్యూస్):** యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సోనియా గాంధీ పుట్టిన రోజు సందర్భంగా గాంధీ భవన్ లో జరిగిన కేక్ కటింగ్, బ్లడ్ డొనేషన్ క్యాంప్ లో ఆర్గనైజర్ ఉప్పల్ నియోజకవర్గ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్, ఉప్పల్ యూత్ కాంగ్రెస్ నాయకులు సుమారు 100 మంది పైగా బ్లడ్ డొనేషన్ లో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్, టీపీసీసీ ప్రెసిడెంట్ మహేష్ గౌడ్, స్పోర్ట్స్ అథారిటీ శివసేన రెడ్డి, రాజ్యసభ మెంబర్ అనిల్ కుమార్ యాదవ్, అంబర్పేట్ ఇంచార్జ్ రోహిన్ రెడ్డి, ఉప్పల్ నాయకులు సచిన్, వాసు, రాజు రఘు, మహేష్, ప్రకేష్, జాఫర్, షాయద్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పిఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీపై అవగాహన సదస్సు



**ప్రొద్దుటూరు, డిసెంబర్ 9 (నిఘా న్యూస్):** ప్రొద్దుటూరు నార్త్ సెక్షన్ 33/11 కెవి ఐడిఏ విద్యుత్తు ఉపకేంద్రం గోపవరం పంచాయితీ నందు సోమవారం ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన స్కీము అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ విజి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ పెరుగుతున్న విద్యుత్తు డిమాండ్, దానికి తగ్గట్టు బిల్లులు వస్తుండటంతో సామాన్యులు ఇబ్బంది పడుతుంటారని, తమకు వచ్చే తక్కువ సంపాదనలోనే ఈ బిల్లులకు కూడా కొంత వెచ్చించాల్సి వస్తుందని, ఇలాంటి వారిని దృష్టిలో పెట్టుకుని విద్యుత్ బిల్లుల నుంచి కొంత ఊరట కలిగించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజనను తీసుకొని వచ్చిందని, దీని కింద రాయితీతో గృహ వినియోగదారులు ఇంటిపైన సోలార్ రూఫ్ టాప్ ను నిర్మించుకొని విద్యుత్ బిల్లులు తగ్గించుకోవచ్చని వివరించారు. ఈ పథకం వల్ల గృహ వినియోగదారులకు గతంలో కంటే అతి తక్కువ విద్యుత్ బిల్లు వస్తుందని, ఇంటిపై కప్పు పై కనీసం 10 చదరపు మీటర్లు లేదా 100 చదరపు అడుగులు కలిగిన స్థలంలో కిలోవాటు సామర్థ్యం కలిగిన సోలార్ రూఫ్ టాప్ ను ఏర్పాటు చేసుకోవచ్చని, కిలోవాట్ కు సంబంధించి సోలార్ ఏర్పాటుకు 90 వేల రూపాయలు ఖర్చు అవుతుండగా ప్రభుత్వం నుంచి 30 వేల రూపాయలు రాయితీ వస్తుందని, 2 కిలోవాట్లకు 1.4 లక్షలు అవుతుండగా 60 వేల రూపాయలు రాయితీ వస్తుందని, 3 కిలోవాట్లకు 2.0 లక్షలు అవుతుండగా 78 వేల రూపాయలు రాయితీ వస్తుందని తెలియజేశారు. ఈ పథకం కింద సోలార్ రూఫ్ టాప్ నిర్మించుకునే వారికి బ్యాంకుల నుంచి అతి తక్కువ వడ్డీకే రుణాలు ఇస్తారని తెలిపారు. ఈ పథకాన్ని వినియోగించుకోవాలనుకునేవారు. www.pmsuryaghar.gov.in వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాక్టికల్ గా సోలార్ నుండి ఏ విధంగా విద్యుత్తు ఉత్పత్తి అవుతుందో అనే విషయాన్ని సనా ఎంటర్ప్రైజెస్ వెండార్ వారు వివరంగా చూపించారు. కార్యక్రమంలో విద్యుత్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నార్త్ సెక్షన్, సోలార్ వెండర్లు, ప్రజలు విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# కొండపాకలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



**సిద్దిపేట, డిసెంబర్ 9 (నిఘా న్యూస్):** సోనియాగాంధీ జన్మదిన కార్యక్రమాన్ని సోమవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం కొండపాక మండల పరిధిలోని రాజీవ్ రహదారి వెలికట్ట చౌరస్తా వద్ద కొండపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాసరి లింగారావు ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లింగారావు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో ఎంతోమంది విద్యార్థులు, నిరుద్యోగులు , ఉద్యోగులు, ఆత్మబలిధానం చేసుకున్న వారిని చూసి సోనియమ్మ మనసు చలించిపోయి పార్లమెంట్ లో బిల్లును ప్రవేశపెట్టాలని కోరింది. దానికి ప్రతిపక్షాలు వ్యతిరేకించినప్పటికి మోజువాణి ఓటుతో తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించినటువంటి ప్రదాత సోనియమ్మ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అనసూయ కనకరాములు, కొండపాక మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కొయ్యడ వెంకటేష్, గజవెల్లి సుదర్శన్, కాంగ్రెస్ మహిల అధ్యక్షులు సుశీల, కాంగ్రెస్ పార్టీ మండల ఎస్సి సెల్ అధ్యక్షులు మల్లికార్జున్ మాదిగ, మాజీ యూత్ ప్రెసిడెంట్ బట్ట పరశు రాములు,యూత్ ప్రెసిడెంట్ బాబు,సొసైటీ డైరెక్టర్ బూర్గుల సురేందర్ రావు,మైనార్టీ అధ్యక్షులు ఆరిఫ్,యూత్ వైస్ ప్రెసిడెంట్ ప్రభాస్, సోషల్ మీడియా ఇన్చార్జి చిరంజీవి, గ్రామ అధ్యక్షులు పెరుగు తిరుపతి, తాళ్లపల్లి అంజయ్య ,మంద కొమురయ్య, మద్దూరి శ్రీనివాస్, పంజా అఖిల్ కరుణాకర్,బంధరం వెంకటేశం,ఉప సర్పంచ్ రమేష్, సిద్దులు,కనకయ్య, మల్లయ్య, పర్శరాములు, గంగాధార్, మల్లేశం, నరేశ్,చుక్క యాదయ్య రాజు, తిరుపతి రెడ్డి నర్సింలు,రమేష్, మహేష్, సంజు,కనకరావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పండ్ల మార్కెట్ లో ఉచిత వైద్య శిబిరం



**బాటసింగారం, డిసెంబర్ 9 (నిఘా న్యూస్):** సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా మలక్ పేట యశోద హాస్పటల్స్ సహకారంతో సోమవారం బాటసింగారం పండ్ల మార్కెట్ లో పలు రంగాలలో అనుభవం ఉన్న వైద్యులచే ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేయడదం జరిగిందని గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి అన్నారు. హమాలీలు ,రైతులు, వర్తకులు, మార్కెట్ సిబ్బంది, పాలకవర్గం అందరూ వైద్య పరీక్షలు చేయించుకున్నారని ఎంతో విలువైన వైద్య పరీక్షలను పాలకవర్గం తరపున రైతులకు ఉచితంగా చేయించామని తెలిపారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ సోనియా గాంధీ కృషి వల్లే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని వారికి మనం అంతా ఋణపడి ఉంటామని అన్నారు. అమరుల త్యాగాలను చూసి చలించి అప్పటి యూపీఏ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక రాష్ట్రం ఇచ్చి తెలంగాణ కలను సాకారం చేసిందని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడి ఒక సంవత్సరం గడిచిన సందర్భంగా రైతులకు అనేక రకాల ప్రోత్సాహకాలను అందించిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సీహెచ్. బాస్కర చారి మార్కెట్ డైరక్టర్లు రఘుపతి రెడ్డి అంజయ్య గణేష్ నాయక్ వెంకట్ గుప్తా, ఇబ్రహీంతో పాటు మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి శ్రీనివాస్ మరియు యశోద హాస్పిటల్ డాక్టర్లు అరవింద్ మౌనిక, ఉమాదేవి సూర్య, వాసు కిరణ్, శ్రీధర్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు మైథిలి ఎంపిక

### అభినందించిన ప్రధానోపాధ్యాయుడు రవీందర్




**ముస్తాబాద్, డిసెంబర్ 9 (నిఘా న్యూస్):** జిల్లా స్థాయిలో జరిగిన బాల వైజ్ఞానిక ప్రదర్శనలో రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని గంప మైథిలి తయారు చేసిన వాతావరణ కాలుష్యంతో సహజ వాయువు తయారీ అనే ప్రదర్శన ద్వారా ప్రథమ బహుమతి అందుకోవడం జరిగింది. తదుపరి రాష్ట్రస్థాయిలో జరిగే వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపిక కావడం అభినందనీయని ప్రధానోపాధ్యాయులు అంబటి రవీందర్ తెలియజేశారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ ఈ ప్రాజెక్టు పర్యావరణ హితమైన సహజవాయువు తయారీ, వాతావరణ కాలుష్యాన్ని తగ్గించడం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. విద్యార్థి మైథిలి రాష్ట్రస్థాయి విజ్ఞాన ప్రదర్శనకు ఎంపిక కావడానికి కృషి చేసిన గైడ్ గా పలు సూచనలు ఇచ్చిన రాజ్ మహమ్మద్, ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వీరస్వామి, రాజేంద్రప్రసాద్, జోత్స్న ఎల్లారెడ్డి, జ్యోతి, రాణి శంకరయ్య, గోవర్ధన్,లక్ష్మణ్, శ్రీనివాస్ వ్యాయామ ఉపాధ్యాయులు రాజశేఖర్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ సాధన దీక్ష దివస్

### తెలంగాణ తల్లికి పాలాభిషేకం

### కెసిఆర్ తోనే స్వరాష్ట్రం



**ముస్తాబాద్, డిసెంబర్ 9 (నిఘా న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలోని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు భూంపెల్లి సురేందర్ రావు ఆధ్వర్యంలో తెలంగాణ సాధకుడు రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నవంబర్ 29 దీక్షా దివస్ ద్వారా తెలంగాణ వచ్చుడో కేసీఆర్ సచ్చుడో అనే నినాదంతో ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభించిన రోజు తెలంగాణ దీక్ష దివస్ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు. తెలంగాణ తల్లి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పాలాభిషేకం చేశారు. కెసిఆర్ సారథ్యంలో సకల జనులను ఏకతాటిపై నడిపించి కేంద్రప్రభుత్వం దిగి వచ్చేలా చేసిన ఘనత కెసిఆర్ దేనిని పార్టీ నాయకులు వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో విజయం సాధించి ఆమరణ దీక్ష విరమణ చేసిన రోజు డిసెంబర్ 9వ తేదీన కావడం సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పిలుపు మేరకు దీక్ష దివస్ ను పురస్కరించుకొని మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి, అంబేద్కర్ విగ్రహాలకు పాలాభిషేకం చేసి పూల మాలలు వేశామని మండల అధ్యక్షుడు భొంపల్లి సురేందర్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు భూమి భూంపల్లి సురేందర్ రావు మండల సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి పట్టణ అధ్యక్షుడు భరత్ మాజీ మండల అధ్యక్షులు సంతోష్ రావు కొమ్ము బాలయ్య మాజీ కోఆప్షన్ నెంబర్ సర్వర్ పాషా మాజీ ఎంపిటిసిలు మాజీ సర్పంచులు అన్ని గ్రామాల సీనియర్ బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



శ్రీ మణికంఠ అయ్యప్ప స్వామి పూజా విధానం పుస్తకాలను రాష్ట్ర బీఆర్ఎస్ నాయకుడు దూసరి శ్రీనివాస్ గౌడ్ గురు స్వామి అయ్యప్ప స్వాములకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దాదాపు ఐదు వేల పుస్తకాలను ఆయన పంపిణీ చేశారు.
*-అంబర్ పేట్, డిసెంబర్ 9 (నిఘా న్యూస్):*

## బషీరాబాద్ లో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



**తాండూరు, డిసెంబర్ 9 (నిఘా న్యూస్):** బషీరాబాద్ మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలి దగ్గర కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కలాల్ నర్సింలు గౌడ్ ఆధ్వర్యంలో సోనియా గాంధీ జన్మదినం వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు పంచుకున్నారు. జన్మదిన శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ మునీర్ అహ్మద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కమ్యూనిటీ భవన నిర్మాణానికి విరాళం



**పెబ్బేరు, డిసెంబర్ 9 (నిఘా న్యూస్):** పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలోని ధర్మ శాస్త్ర అయ్యప్పస్వామి దేవాలయంలో కమిటీ హాల్ నిర్మాణం చేపట్టారు.సోమవారం పట్టణానికి చెందిన ఎంఐఎం పార్టీ మండల అధ్యక్షుడు ఎండి.అఫ్రోజ్ రూ.5,016 ఆలయ కమిటీ సభ్యులకు అందించారు. ఆయన మాట్లాడుతూ గతంలో అయ్యప్పస్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించే వాడినని ఈసారి తన వంతుగా నిర్మాణానికి విరాళం అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంఐఎం పార్టీ నాయకులు అమేర్, మస్తాన్, జయరాజ్,సలాం,మహబూబ్,సమీర్ తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్ నుండి తరలిన కాంగ్రెస్ నేతలు



**మేడ్చల్, డిసెంబర్ 9 (నిఘా న్యూస్):** ప్రజా పాలన విజయోత్సవాలు కార్యక్రమంలో భాగంగా సచివాలయ ఆవరణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా జరిగిన తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమంలో మేడ్చల్ పురపాలక సంఘం నుండి 600 మంది మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారని చైర్ పర్సన్ మర్రి దీపిక రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి 12 బస్సులలో మహిళా సంఘాల సభ్యులను సెక్రటేరియట్ కు తరలించామని అన్నారు. తెలంగాణ ఇచ్చిన సోనియమ్మ పుట్టిన రోజున తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించడం హర్షించదగ్గ విషయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి. నాగి రెడ్డి, కౌన్సిలర్ కె. మహేష్, నాయకులు మర్రి నర్సింహా రెడ్డి, మెప్మా కొ ఆర్డినేటర్ నరేష్, మెప్మా ఆర్ పీ లు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డును ఆనుకుని నిర్మాణాలు చేపట్టొద్దు



**మేడ్చల్, డిసెంబర్ 9 (నిఘా న్యూస్):** మేడ్చల్ పట్టణంలో తుమ్మచెరువు నుండి ఎస్బిఐ వరకు ప్రస్తుతం ఉన్న యూజీడి లైన్ మరమ్మత్తుల కారణంగా ట్రాఫిక్ డైవర్షన్ చేయనున్న దృష్ట్యా రోడ్డుపక్కన ఉన్న అక్రమ కట్టడాలను మున్సిపల్ అధికారులు తొలగించారు. జెసిబి సహాయంతో రోడ్డు పక్కన ఉన్న అక్రమ కట్టడాలను కూల్చివేశారు. యూజిడీ లైన్ మరమ్మతుల కారణంగా ట్రాఫిక్ ను వివేకానంద విగ్రహం నుండి మార్కెట్ మీదుగా మార్కెట్ మీదుగా డైవర్షన్ చేయడం జరిగిందని మేడ్చల్ మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా రోడ్డు పక్కన ఉన్న అక్రమ కట్టడాలను తొలగించడం జరిగిందని కమిషనర్ నాగిరెడ్డి తెలిపారు. భవిష్యత్తు రోడ్డుకు ఆనుకొని అక్రమ నిర్మాణాలు చేపట్ట రాదని కోరారు.



నగరంలోని ట్యాంక్ బండ్ వద్ద నిర్వహించిన టూ-కే రన్ లో పాల్గొన్న జిహెచ్ఎంసి అదనపు కమిషనర్ (స్పోర్ట్స్) ఎన్. యాదగిరిరావు, అంబర్ పేట సర్కిల్ డిప్యూటీ కమిషనర్ మారుతి దివాకర్ తదితరులు.

*-అంబర్ పేట, డిసెంబర్ 9 (నిఘా న్యూస్):*

## కొత్తపల్లిలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



**నిజాంపేట్, డిసెంబర్ 9 (నిఘా న్యూస్):** సంగారెడ్డి జిల్లా కొత్తపల్లిలో సోమవారం కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు తెలంగాణ రాష్ట్ర ప్రదాత సోనియాగాంధీ జన్మదిన వేడుకలో పాల్గొన్న మాజీ సర్పంచ్ సాయిలు మాట్లాడుతూ 60 ఏళ్ళ ఆకాంక్షలు నిజం చేసి నాలుగు కోట్ల ప్రజల ఆశలకు ప్రాణం పోసి తెలంగాణ గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన సోనియమ్మ అని పేర్కొన్నారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టినటువంటి సంక్షేమ పథకాలు ఆరోగ్యశ్రీ ఉపాధి హామీ పేదలకు ఇందిరమ్మ ఇండ్లు అనేక ప్రాజెక్టులు కానీ బీడీఎల్ బిహెచ్ఇఎల్ కంపెనీ తెచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కురుమ శంకర్ డీలర్ సాయిలు కురుమ హనుమంతు, సంగయ్య, దేవయ్య సంపతీ సాయిలు సంపతి లక్ష్మయ్య యాటకరి రామయ్య ఇల్లుట్ల సంగమేష్ కురుమ మల్లేష్ కాశ బోయిన దుర్గయ్య సాయిలు పోతనపల్లి శంకర్ ఆరేపల్లి బీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## అమీన్ పూర్ లో సోనియా జన్మదిన వేడుకలు



**అమీన్ పూర్, డిసెంబర్ 9 (నిఘా న్యూస్):** 60 ఏళ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన తెలంగాణ తల్లి సోనియా గాంధీ జన్మదిన వేడుకలను పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ నివాసంలో ఘనంగా నిర్వహించారు. కాట దంపతులు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన ఘనత సోనియా గాంధీది అని అన్నారు. ప్రతీ పేదోడికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు. నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన ఘనత సోనియా గాంధీ అని గుర్తు చేసారు. రాష్ట్రంలో అన్ని వర్గాల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు.

## అడ్డగూడూరులో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



**అడ్డగూడూర్, డిసెంబర్ 9 (నిఘా న్యూస్):** అడ్డగూడూరు మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ జన్మదిన వేడుకలను మోత్కూర్ మార్కెట్ డైరెక్టర్ బాలెంల విద్యాసాగర్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి బాణాసంచా కాల్చి ఘనంగా జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బొమ్మగాని లక్ష్మయ్య, బైరెడ్డి అశోక్ రెడ్డి, మేకల పవన్, బాలెంల మహేందర్, అలువల శంకర్,బండ నరేందర్, ఎలిజాల కిరణ్, ఉడుగు మల్లేష్,బాలెంల జీవన్, బైలికా వెంకన్న,దాసరి వీరలక్ష్మి, గుత్తా వినోద, పసునూరి లక్ష్మి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఇందిరాపార్క్ వద్ద ధర్నాలో పాల్గొన్న ఆశా వర్కర్లు



**అడ్డగూడూరు, డిసెంబర్ 9 (నిఘా న్యూస్):** ఎన్నికల మ్యానిఫెస్టోలో పొందుపరిచిన విధంగా వేతనాలు పెంచాలని, ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ అడ్డగూడూరు కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని ఇందిరాపార్క్ వద్ద నిర్వహించిన ధర్నాలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఆశలు మాట్లాడుతూ తమకు 18 వేల వేతనం చెల్లించాలని ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వని డిమాండ్ చేశారు.

# సంగారెడ్డిలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

### ప్రతీ హామీని అమలు చేస్తాం
### టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి





**సంగారెడ్డి, డిసెంబర్ 9 (నిఘా న్యూస్):** ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. సోనియా గాంధీ 78వ జన్మదిన వేడుకల సందర్భంగా స్థానిక ఐబి ఆఫీస్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డిని విజన్ ఉన్న నాయకుడిగా ప్రశంసించారు. కార్యక్రమంలో కేక్ కట్ చేసి బీదలకు పంచి వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే తెలంగాణ అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ రాష్ట్రం అప్పుల ఊబిలో చిక్కుకుందని, రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభంలోకి నెట్టారని ఆరోపించారు. అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని, ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చుతామని హామీ ఇచ్చారు. సోనియా గాంధీ తెలంగాణ ఆవిర్భావంలో కీలక పాత్ర పోషించారని, రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను గౌరవించి కాంగ్రెస్ ఇచ్చిన హామీని నెరవేర్చారని కొనియాడారు. ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ నష్టం జరిగినప్పటికీ, తెలంగాణ కోసం తీసుకున్న నిర్ణయం ప్రజల ఆకాంక్షలకు చిహ్నమని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారం కోల్పోతున్నందున నిరాశలో ఉన్నారని, ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ నేతల మాటలను నమ్మవద్దని, కాంగ్రెస్ పార్టీ ప్రతి హామీ అమలు చేయడానికి కట్టుబడి ఉందని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. జగ్గారెడ్డి యువత కోసం 11 నెలల్లో 58 వేల ఉద్యోగాలు కల్పించిన ఘనత కాంగ్రెస్‌దేనని గుర్తు చేశారు. రైతుల సంక్షేమం పట్ల తమ పార్టీ ఎప్పుడూ కట్టుబడి ఉంటుందని అన్నారు. రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చేయడం వరకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. తన వ్యక్తిగత జీవితానికి సంబంధించిన విషయంలో మార్చి నెలలో తన కూతురు (కూచి)వివాహం జరగనున్నట్లు ప్రకటించి అందరి ఆశీర్వాదాలను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు రాంరెడ్డి, అనంత కిషన్, కున సంతోష్, సదాశివపేట మార్కెట్ కమిటీ చైర్మన్ సదకుల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డిలో బిజేపీ కార్యశాల



**అమీన్ పూర్, డిసెంబర్ 9 (నిఘా న్యూస్):** జిల్లా బిజెపి అధ్యక్షురాలు గోదావరి ఆధ్వర్యంలో జిల్లా అసెంబ్లీ కన్వీనర్లు మండల అధ్యక్షుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర నాయకులు శాంత కుమార్ వీచేసి కార్యాల శాల కార్యక్రమంలో భాగంగా వివిధ మండలాల అధ్యక్షులను బూత్ కమిటీలు క్రియాశీల సభ్యత్వాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అందులో భాగంగా అమీన్పూర్ మండల బిజెపి అధ్యక్షులు ఈర్ల రాజు ముదిరాజ్ మాట్లాడుతూ అమీన్పూర్ మండలంలో గల 24 బూతులకు గాను 24 బూత్ కమిటీల అధ్యక్షులను 100 శాతం ఏసీ ఆ పత్రాలను జిల్లా అధ్యక్షురాలు గోదావరి కి అందజేయడం జరిగింది. అదేవిధంగా మండలంలో ఐదు వేలకు పైచిలుకగా బిజెపి నంబర్ షిప్ చేసి పటాన్చెరు అసెంబ్లీలో అమీన్పూర్ మండలం మొదటి స్థానంలో ఉండడం సంతోషకరమని రాష్ట్ర నాయకులు శాంత కుమార్ అభినందనలు తెలిపారు. అదేవిధంగా 27 క్రియాశీల సభ్యత్వాలు చేయించారు. ముఖ్యంగా ప్రతి బూత్ కమిటీలో ముగ్గురు మహిళలకు అవకాశం కల్పిస్తూ భారతీయ జనతా పార్టీ మహిళలకు పెద్దపీట వేయడం జరిగిందని ఈర్ల రాజు ముదిరాజ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అదెల్లి రవీందర్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి అమీన్పూర్ మండల బిజెపి అధ్యక్షులు ఈర్ల రాజు ముదిరాజ్. అమీన్పూర్ మండల బిజెపి ప్రధాన కార్యదర్శి తన్నీరు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



విశ్రాంత జ్యుడీషియల్ అధికారి వివేకావతి (80) జన్మదిన వేడుకలు రిటైర్డ్ జిల్లా జడ్జి కె.వి.విజయ్ కుమార్ నేతృత్వంలో నగరంలోని ప్రముఖ హోటల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ లో సుదీర్ఘకాలం సేవలందించిన విశ్రాంత పాలన అధికారి కె.విజయనందం, రెవరెండ్ పాస్టర్ డాక్టర్ జి.మోజెస్ తదితరులు పాల్గొన్నారు.


*-హైదరాబాద్, డిసెంబర్ 9 (నిఘా న్యూస్):*

## నారాయణపేటలో ప్రజావాణి



**నారాయణపేట, డిసెంబర్ 9 (నిఘా న్యూస్):** ప్రజావాణి లో వచ్చిన ఫిర్యాదులు సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ బెన్ శాలం ఆదేశించారు. సోమవారం ప్రజావాణి సమావేశ మందిరం లో ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుండి అదనపు కలెక్టర్ రెవిన్యూ బెన్ షాలం దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజావాణి, ప్రజాదర్బార్ కు సంబంధించిన దరఖాస్తులను నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. ఆయా శాఖల అధికారులు ఎప్పటికప్పుడు వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తూ పరిష్కరించాలని పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా మొత్తం 27 దరఖాస్తులను జిల్లా అదనపు కలెక్టర్ స్వీకరించారు. కొన్ని దరఖాస్తులను సంబంధిత అధికారులకు సమావేశ మందిరంలోనే అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రామచందర్, ఏవో జయసుధ ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి అందజేత



**పటాన్ చెరు, డిసెంబర్ 9 (నిఘా న్యూస్):** ఆపద కాలంలో ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు ఆపన్న హస్తం అందిస్తోందని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్చెరు డివిజన్ పరిధిలోని జెపి కాలనీకి చెందిన గంగాధర్ రెడ్డి కుమారుడు సాయి కిరణ్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈ నేపథ్యంలో మెరుగైన చికిత్స కోసం స్థానిక ఎమ్మెల్యే ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధి కోసం దరఖాస్తు చేసుకున్నారు. బాలుడు చికిత్స కోసం మంజూరైన రెండు లక్షల 50వేల రూపాయల విలువైన ఎల్ఓసి అనుమతి పత్రాన్ని సోమవారం ఎంఎల్ఏ జిఎంఆర్ బాలుడు తండ్రికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదల సంక్షేమం, ఆర్థిక అభ్యున్నతి లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని తెలిపారు. పూర్తి పారదర్శకతతో ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రజా పాలన అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు యాదగిరి యాదవ్, దేవానంద్, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మాజీ సర్పంచులు అంతిరెడ్డి, భాస్కర్ గౌడ్ ,తదితరులు పాల్గొన్నారు.

# బీడీ కార్మికులను ప్రభుత్వం అదుకోవాలి

- బీడీ ప్యాకింగ్ దారులకు 2500 పింఛన్
- ఇందిరమ్మ ఇళ్లలో ప్రాధాన్యత కల్పించాలి
- బీడీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు రమేష్



**ముస్తాబాద్, డిసెంబర్ 9 (నిఘా న్యూస్):** తెలంగాణ బీడీ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ముస్తాబాద్ మండలంలో గల బీడీ కంపెనీలో పనిచేస్తున్న బీడీ ప్యాకర్లు ఎదుర్కొంటున్న సమస్యలను బీడీ వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా గౌరవ అధ్యక్షుడు మూశం రమేష్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ బీడీ ప్యాకర్లు చాలామందికి ఇండ్లు లేక అద్దె ఇళ్లలో ఉంటూ ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. బీడీ కంపెనీలు నెలలో వారం పది రోజులే కార్మికులకు పని కల్పిస్తున్నాయని, ప్రభుత్వం బీడీ కార్మికులందరికీ 2500 పెన్షన్ ఇస్తామన్న హామీ నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం బీడీ మీద విపరీతమైన టాక్స్ వసూలు చేస్తున్నది కానీ కార్మికుల సంక్షేమం సంక్షోభంలోకి నెట్టిందని విమర్శించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీడీ కార్మికుల పట్ల నిర్లక్ష్యం వీడి సంక్షేమం అందించాలని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు శురం పద్మ, ముస్తాబాద్ మండల నాయకులు కుర్ర రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ బిహెచ్ విశ్రాంత ఉద్యోగుల సమావేశం




**గడ్డి అన్నారం, డిసెంబర్ 9 (నిఘా న్యూస్):** స్టేట్ బ్యాంక్ అఫ్ హైదరాబాద్ విశ్రాంత ఉద్యోగుల సంఘం సమావేశం గడ్డిన్నారం కాలనీ 2 లో జరిగింది. ఈ సమావేశంలో రిటైర్డ్ సిజిఎం విజయకుమార్ ముఖ్యఅతిథిగా, రిటైర్డ్ జిఎం మురళీప్రసాద్ విశిష్ట అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా విశ్రాంత ఉద్యోగుల సమస్యలపై చర్చించారు. అనంతరం 75 విశ్రాంత ఉద్యోగులను శాలువా, మెమెంటోలతో సత్కరించారు. ఈ సమావేశంలో సంఘం అధ్యక్షులు ఎమ్.చక్రపాణి, ప్రధాన కార్యదర్శి కే.రోహిణి రావు, కార్యనిర్వాహక అధ్యక్షుడు ఉప్పు సుధాకర్, ఉపాధ్యక్షులు జి.ములినిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఒత్తిడి లేని జీవితం ఆరోగ్యకరం

### ఆవేశంలో తప్పుడు నిర్ణయాలకు ఆస్కారం
### ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్.అవినాష్



**వికారాబాద్, డిసెంబర్ 9 (నిఘా న్యూస్):** నిత్యజీవితంలో జరిగే చిన్న చిన్న అంశాల విషయంలో అతిగా ఆలోచించి ఒత్తిడికి గురి కాకుండా ఉండడమే శ్రేయస్కరమని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అవినాష్ హితవు పలికారు. తీవ్ర ఒత్తిడికి గురైనప్పుడు, ఆవేదన చెంది, ఆవేశంలో తప్పుడు నిర్ణయాల్లో భాగంగా ఆత్మహత్యకు పాల్పడడానికి పూనుకోవద్దని పునరుద్ఘాటించారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలోని మిషన్ ఆసుపత్రిలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అవినాష్ అనారోగ్య సమస్యలతో ఆసుపత్రికి సందర్శించిన ప్రజలకు డాక్టరు రుసుము లేకుండా ఉచితంగా వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత వంద సంవత్సారాల నుంచి మిషన్ ఆసుపత్రిలో ప్రజలకు వైద్య సేవలు అందించడం జరుగుతుందని వివరించారు. రోగులకు, సహాయకులకు ఒక పూట ఉచితంగా మధ్యాహ్న భోజనం అందించడం జరుగుతుందని తెలిపారు. మానసిక ఒత్తిడితో ఉన్న వారికి ఆరోగ్యం అనుసరించి అవగాహన కల్పించారు.మారుతున్న కాలాన్ని బట్టి మనమందరం మారాలని కోరారు. వైఫల్యాలను ఎదుర్కొని ధైర్యంగా జీవించడం అలవర్చుకోవడమే ఉత్తమమైన మార్గం అని స్పష్టం చేశారు. ప్రకృతి వైపరీత్యాల ద్వారా జరిగిన ఆర్థిక నష్టం సంభవించినప్పుడు, ఉద్యోగం సాధించడంలో విఫలమైనప్పుడు అనారోగ్య సమస్యలకు గురైనప్పుడు, తదితర సమస్యలు ఏర్పడినప్పుడు ఆత్మవిశ్వాసం కోల్పోకుండా ధైర్యంగా ఉండి సమస్యలను పరిష్కరించుకోవాలని పేర్కొన్నారు. ప్రతినిత్యం ఆరోగ్య సూత్రాలను పాటించడం అలవర్చుకుంటే, ఏ సమస్యనైనా పరిష్కరించుకోవచ్చని స్పష్టంగా వివారించారు. దురాలవాట్లకు దూరంగా ఉండడమే శ్రేయస్కరమని వెల్లడించారు. ప్రతినిత్యం వ్యాయామం చేయడం, పోషక విలువలు కలిగిన ఆహారం సమయానుసారంగా భుజించడం, ఆరోగ్య వాతావరణంలో జీవించడం. సమయానుసారంగా నిద్రించడం, దీంతోపాటు సామాజిక అంశాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. చిన్న చిన్న విషయాలకు భయపడటం మానుకోవాలని వెల్లడించారు. చిన్న చిన్న వైఫల్యాలకు గురైనప్పుడు మానసిక ఒత్తిడికి గురి కాకుండా ధైర్యంగా ఉండి సమస్యను పరిష్కరించే విధంగా ప్రజలందరూ కృషి చేస్తారని ఆకాంక్షించారు.

## నల్లకుంటలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



**అంబర్ పేట, డిసెంబర్ 9 (నిఘా న్యూస్):** నాలుగున్నర కోట్ల ప్రజల ఆకాంక్షలను అర్థం చేసుకొని పార్టీని పణంగా పెట్టి తెలంగాణ ప్రజలకు స్వరాష్ట్రాన్ని ఇచ్చిన ఘనత సోనియా గాంధీ కే దక్కుతుందని అంబర్ పేట నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ కొనియాడారు. నల్లకుంట డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జి.లక్ష్మణ్ ఆధ్వర్యంలో సోమవారం వాణి ఫోటో స్టూడియో వద్ద కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ 78వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు కేక్ కట్ చేసి సోనియా గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు హరినాథ్ రెడ్డి, కట్టెల సుభాష్, సాగర్ రెడ్డి, విజిత రెడ్డి, మురళీకృష్ణ, మధుసూదన్ రెడ్డి, శ్రవణ్, శరత్ ముదిరాజ్, మధు, కిరణ్, సందీప్ గౌడ్, నాని, హరి తిలక్ సింగ్, కుమార్,శాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

## హాజరైన ఎమ్మెల్యే మేఘారెడ్డి



**పెబ్బేరు, డిసెంబర్ 9 (నిఘా న్యూస్):** సోనియా గాంధీ వల్లే తెలంగాణ వచ్చిందని, ఆమె లేనిదే ప్రత్యేక రాష్ట్రం లేదని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు.కాంగ్రెస్ నేతృత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోందన్నారు. రాజీవ్ గాంధీ కుటుంబం దేశం కోసం ప్రాణాలు అర్పించిందని, కేటీఆర్ తెలంగాణ కోసం ఏం త్యాగం చేశారని ప్రశ్నించారు. ఈ సందర్భంగా పెబ్బేరు పట్టణంలోని సుభాష్ చంద్రబోస్ చౌరస్తాలో సోమవారం పెబ్బేరు మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తల ఆధ్వర్యంలో సోనియాగాంధీ జన్మదినాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే మేఘారెడ్డి పాల్గొన్నారు. ముందుగా కేక్ కట్ చేసి ఆయన మాట్లాడుతూ అధికారం కోల్పోయినా కేటీఆర్‌లో ఏమాత్రం అహంకారం తగ్గలేదని,ఇప్పటి కైనా ఆయన పగటికలలు కనడం మానుకోవాలని హితవు పలికారు.బీఆర్ఎస్ హయాంలో లక్షల కోట్ల దోపిడీ జరిగిందని,ఇక ఆ పార్టీ అధికారంలోకి వచ్చే ప్రసక్తే లేదన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న తెలంగాణ తల్లి విగ్రహం తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించే విధంగా ఉందని కితాబు ఇచ్చారు.సీఎం రేవంత్ పాలనలో ఎలాంటి నిర్బంధం లేదని,ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా నిరసన తెలుపుకొనే అవకాశం ఉందని చెప్పారు. శాంతి భద్రతలకు భంగం కల్గించే ప్రయత్నం చేస్తే ఊరుకునేది లేదన్నారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ప్రమోదిని రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్ మార్కెట్ వైస్ చైర్మన్ ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి కౌన్సిలర్లు అశ్విని సత్యనారాయణ, అక్కమ్మ, కాంగ్రెస్ నాయకులు వెంకటరమణ,రామిరెడ్డి, శ్రీహరి రాజు,ఎస్సీ సెల్ నాయకులు గంధం రాజశేఖర్,గంధం రంజిత్ కుమార్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రాజేష్, యుగేందర్ రెడ్డి,దయాకర్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్లు రామన్ గౌడ్,నరసింహనాయుడు,సురేందర్ గౌడ్, వెంకటేష్ సాగర్, సత్యనారాయణ రెడ్డి,మల్లేష్ యాదవ్, కావలి బాలస్వామి, బాపనపల్లి రమేష్,గొడుగు పెద్ద ఎల్లస్వామి, మాజీ డైరెక్టర్ రాములు, శివ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ తల్లి నుండి.. బతుకమ్మను దూరం చేశారు

## సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్



**సంగారెడ్డి, డిసెంబర్ 9 (నిఘా న్యూస్):** తెలంగాణ తల్లి విగ్రహ రూపురేఖల మార్పు పై స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ సంచలన వ్యాఖ్యలు చేశారు .2015లో సంగారెడ్డి కలెక్టరేట్ ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని అప్పటి మంత్రి తన్నీరు హరీశ్ రావు ఆవిష్కరించారని, ఆ విగ్రహమే తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిందని గుర్తు పేర్కొన్నారు. విగ్రహ ఆవిష్కరణలో పాల్గొన్న ప్రముఖులు హాజరయ్యారని తెలిపారు. అప్పటి కలెక్టర్ రాహుల్ బొజ్జా, నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, అందోల్ ఎమ్మెల్యే బాబు మోహన్ వంటి పలువురు ప్రముఖులు ఉన్నారని తెలిపారు. తెలంగాణ తల్లి విగ్రహం మార్పు పై ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ విగ్రహ రూపురేఖలను మార్చి కొత్త విగ్రహాన్ని ఆవిష్కరించడంపై ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. తెలంగాణ తల్లి కన్నీళ్లు పెట్టేలా ఈ మార్పులు ఉన్నాయని పేర్కొన్నారు. తెలంగాణ తల్లి నుంచి బతుకమ్మను దూరం చేయడం దారుణమని విమర్శించారు. ఇది కాంగ్రెస్ నేతల కుసంస్కారానికి నిదర్శనమని తెలిపారు. ప్రజలు ఈ మార్పును స్వీకరించరని అభిప్రాయం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ తీరు మార్చుకోక పోతే తెలంగాణ రాష్ట్ర ప్రజలు బుద్ధి చెప్పానున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు మానుకోవాలి హితవు పలికారు.

# అంగన్వాడీలను... ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి



**పలమనేరు, డిసెంబర్ 9 (నిఘా న్యూస్):** రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న అంగన్వాడి వర్కర్లు, హెల్పర్లు, మినీ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా, ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో అర్హులుగా అర్హులుగా గుర్తించాలని ఫోరం పర్ అంగన్వాడి వర్కర్స్, హెల్పర్స్ అండ్ మినీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి వేమేశ్వరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అందులో భాగంగా ఆదివారం పలమనేర్ టౌన్ లో సరస్వతి అధ్యక్షతన చిత్తూరు జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. మొదట 42 రోజులు సమ్మె లో ప్రాణదానం చేసి చనిపోయిన 13 మందిని స్మరించుకుంటూ రెండు నిమిషాలు మౌనం పాటించారు .ఈ సందర్భంగా వేమేశ్వరి మాట్లాడుతూ ఐ సి డి ఎస్ ప్రారంభమై సుమారు 48 సంవత్సరాలు గడుస్తున్న అంగన్వాడి వర్కర్లు, హెల్పర్లు, అండ్ మినీ వర్కర్లును కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు , వెట్టి చాకిరి చేయించుకుని మోసం చేస్తున్నారని ఘాటుగా విమర్శించారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వం ప్రజలకు అందించే సంక్షేమ పథకాలు అందించడంలో అంగన్వాడీలు ముందు వరుసలో ఉంటారనే విషయం ప్రభుత్వాలకి తెలిసినా, వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా ఎందుకు గుర్తించలేదో సమాధానం చెప్పాలని నిలదీశారు. అంగన్వాడీలకు ప్రభుత్వాలు పెట్టే పని భారం వలన ఎంతోమంది శారీరకంగా, మానసిక క్షోభకు గురై ప్రాణాలు కోల్పోయినా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రాణాలు విలువ తెలియకపోవడం బాధాకరమన్నారు. ప్రస్తుతం అంగన్వాడీలకు ఇస్తున్న గౌరవేతనాన్ని రద్దుచేసి కనీస వేతనం ఇవ్వాలని, మినీ వర్కర్లను మెయిన్ వర్కర్లుగా, గుర్తించాలని, అంగన్వాడీలకు ఆరోగ్య నిమిత్తం వేతనంతో కూడిన మెడికల్ లీవులు, రిటైర్మెంట్ అయిన అంగన్వాడి పేర్లు ఉద్యోగులుగా చూపించే యాప్ నుండి వెంటనే తొలగించాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, రిటైర్మెంట్ బెనిఫిట్స్ స్కీం అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో 10 మండలాల వర్కర్లు, హెల్పర్లు, మినీ వర్కర్లు పాల్గొన్నారు. జిల్లా నూతన కమిటీ ఎన్నిక. అధ్యక్షురాలు, శైలజ, కార్యదర్శి, సరస్వతి, కోశాధికారి, చిలకమ్మా, ఉపాధ్యక్షులు, కవిత. సహ కార్యదర్శి నిర్మల. సభ్యులుగా రెడ్డమ్మ, అరుణ కామాక్షి, నాగరత్న, పరిమళ, లోహిత, గౌరవ అధ్యక్షులుగా డి.వి.మునిరత్నం లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# కోదాడలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



**కోదాడ, డిసెంబర్ 9 (నిఘా న్యూస్):** అమరుల త్యాగాలను గుర్తించి తెలంగాణ ప్రజల కలను సాకారం చేసిన ధీరవనిత తెలంగాణ తల్లి సోనియా గాంధీ అని పిసిసి డెలిగేట్ చింతకుంట లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావునుఅన్నారు. సోనియా గాంధీ జన్మదినం సందర్భంగాఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేసుకొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర కోసం పోరాడిన అమరుల త్యాగాలను గుర్తించి తెలంగాణ ప్రజల జీవితాల్లో వెలుగును నడు సోనియాగాంధీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇచ్చిందని అనంతరం మిగులు బడ్జెట్ తో ఉన్న రాష్ట్రాన్ని మాయమాటలతో గద్దెనెక్కిన కెసిఆర్ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని పదేళ్లలో అన్ని వర్గాల ప్రజలు తీవ్ర నిరాశ చెందారన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీఎన్నికల్లో వచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేసి సంక్షేమం, అభివృద్ధితో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. సోనియా గాంధీ ఇటువంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల,వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, పిసిసి ప్రచార కమిటీ రాష్ట్ర కోఆర్డినేటర్ కే ఎల్ ఎన్ ప్రసాద్, కౌన్సిలర్లు షాబుద్దీన్, కోటిరెడ్డి, సుశీల రాజు మదర్, చందర్ రావు, నిరంజన్ రెడ్డి,కాజా మొయినుద్దీన్, నాగమల్లేశ్వరి, పాలూరి సత్యనారాయణ, గరినే కోదాడ పట్టణ ముస్లిం మైనార్టీ ఉపాధ్యక్షులు నజీర్ శ్రీధర్,డేగ శ్రీధర్,మహమ్మద్ అజీమ్, బాగ్దాద్, పంది తిరపయ్య,, పిడతల శ్రీను, కంపాటి శ్రీను, పత్తిపాక జనార్ధన్,బాబా,, ముస్తఫా, బసవయ్య,గంధం పాండు, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## కబేళాలకు రాజన్న కోడెలు..

# పోలీసులకు ఫిర్యాదు చేసిన బిజెపి నేతలు



**వేములవాడ, డిసెంబర్ 9 (నిఘా న్యూస్):** తెలంగాణ లోనే అతిపెద్ద పుణ్యక్షేత్రం సామాన్య భక్తుల ఆరాధ్యదైవానికి సమర్పించే నిజకోడెలను వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి కోడెలను రాంబాబు అనే వ్యక్తి అక్రమంగా తీసుకెళ్ళి గోవధ శాలకు అమ్ముతున్నాడని స్థానిక పోలీస్ స్టేషన్లో బిజెపి పట్టణ అధ్యక్షులు, కౌన్సిలర్ సంతోష్ బాబు ఆధ్వర్యంలో ఫిర్యాదు చేశారు. అనంతరం సంతోష్ బాబు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దేవాలయాల పట్ల నిర్లక్ష్య వైఖరి స్పష్టంగా కనబడుతోంది గత కొద్ది రోజులుగా వేములవాడ రాజరాజేశ్వర స్వామి కోడెలను పెద్ద ఎత్తున హంగు ఆర్భాటలతో రైతులకు పంపిణీ కార్యక్రమంచేపట్టింది కానీ దానిలో ఉన్న అక్రమాలను గమనించకపోవడం రాష్ట్ర ప్రభుత్వానికి దేవాలయాలపై నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుందని వరంగల్ జిల్లా గీసుకొండ మండలం మనుగొండ గ్రామానికి చెందిన మాదాసి రాంబాబు అనే వ్యక్తి అనామకమైన సొసైటీ పేరుతో దాదాపుగా 60 కోడెలను వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవాలయం నుండి తీసుకెళ్లి అక్రమంగా గోవధ శాలలకు అమ్ముతున్నట్లు స్పష్టమైందని కావున మాదాసి రాంబాబు అనే వ్యక్తి పై పూర్తి విచారణ జరిపి అతనిపై అతని సహకరించిన వారిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని రాజన్న గోశాలలో జరుగుతున్న అవకతవకలపై విచారణ చేపట్టాలని స్థానిక వేములవాడ పోలీస్టేషన్లో భారతీయ జనతా పార్టీ పక్షాన ఫిర్యాదు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు కౌన్సిలర్ రేగుల సంతోష్ బాబు, పిన్నింటి హనుమన్లు, అక్క పెల్లి వివేక్ రెడ్డి, గుడిసె మనోజ్, రేగుల రాజకుమార్, నామాల శేఖర్, బిల్లా కృష్ణ, మైలారం శ్రీనివాస్, జవ్వాజి రాజశేఖర్,రేగుల శ్రీకాంత్, మామిళ్ళ లక్ష్మీరాజ్యం, నేరెళ్ల సాయి, సగ్గు రాహుల్,కోరేపు వెంకటేష్, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆరోగ్య కమిటీలకు శిక్షణా శిబిరం



**బెల్లంకొండ, డిసెంబర్ 9 (నిఘా న్యూస్):** పల్నాడు జిల్లా నరసరావుపేటలో సోమవారం ఆర్ వై ఎస్ ఎస్ ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ మేనేజ్డ్ నేచురల్ ఫార్మింగ్ ఆరోగ్యము పోషకాహారం విభాగంలోని డ్వాక్రా సంఘాల నుండి ఎంపిక చేసిన ఆరోగ్య కమిటీ సభ్యులకు శిక్షణ అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్ట్ అధికారిని అమల కుమారి మాట్లాడుతూ వ్యవసాయం ఆరోగ్యంలో మహిళ ప్రాముఖ్యతను,వివరించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన ముఖ్య అతిథి డాక్టర్ ఎస్. రాజగోపాల్ వాతావరణంలోని మార్పు వల్ల వ్యవసాయం పైన చెడు ప్రభావం తద్వారా పండిన పంటలో పోషకాల కొరత గురించి వివరించి ప్రత్యామ్నాయంగా ప్రకృతి వ్యవసాయ చేసి ఆరోగ్యంగా ఉండవచ్చని తెలియచేసారు ఈ కార్యక్రమానికి హెల్త్ అండ్ న్యూట్రిషన్ ఎం ఎఫ్ ఏ లు మౌనిక, ఎం ఎఫ్ ఎఫ్ లు, ఎస్ ఆర్ పి,ఎంటి డ్వాక్రా సంఘాల ఆరోగ్య కమిటీ లు హాజరు కావడం జరిగింది.

## నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్



**ఉప్పల్, డిసెంబర్ 9 (నిఘా న్యూస్):** ఉప్పల్ డివిజన్ లో అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయి. కార్పొరేటర్ రజిత రెడ్డి పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. అందులో భాగంగానే సోమవారం పరమేశ్వర్ రెడ్డి ,రజిత రెడ్డి శ్రీనగర్ కాలనీ చౌరస్తా చిల్కానగర్ వెళ్ళే దారిలో విస్తృతంగా పర్యటించారు. ఈ కాలనీలో 25 లక్షలతో జరుగుతున్న స్ట్రామ్ వాటర్ డ్రైన్ అభివృద్ధి పనులను టీ జిఎస్పిడిసిఎల్ ఏ ఈ నిఖిల్ ,ఏఈ మౌనిక లతో కలిసి పరిశీలించారు.శ్రీనగర్ కాలనీ లో డ్రైనేజీ సమస్యలు తలెత్తకుండా కొత్త స్ట్రామ్ వాటర్ డ్రైనేజీ నిర్మాణం పనులు జరుగుతున్నాయి. తొందరలోనే స్ట్రామ్ వాటర్ డ్రైనేజీ పనులు పూర్తి చేస్తామని కార్పొరేటర్ రజిత రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో సల్ల ప్రభాకర్ రెడ్డి గుల్లపలి నాగరాజ్ కరే శ్రీనివాస్ గౌరిగ ఐలయ్య టి. బాల్ రెడ్డి సుదీర్ కుమార్ ,నర్సింహా గౌడ్ ,పోచయ్య ,నవీన్ ,హరిబాబు ,బాలు క్రాంతి బాబు ,రమేష్ ,వేణు ,నర్సింగ్ రావు ,మహేందర్ ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



**అడ్డగూడూర్, డిసెంబర్ 9 (నిఘా న్యూస్):** అడ్డగూడూరు మండల కేంద్రంలో కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ జన్మదిన వేడుకలను అడ్డగూడూరు మండల కేంద్రంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి బాణాసంచా కాల్చి ఘనంగా జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా అడ్డగూడూరు యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బైరెడ్డి సందీప్ రెడ్డి మాట్లాడుతూ సోనియాగాంధీ కృషి వల్లే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయిందని అన్నారు. అనంతరం అడ్డగూడూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గూడెపు పాండు, కప్పల రాజేష్, మారిశెట్టి మల్లేష్, గూడెపు నాగరాజు, చెడే మహేందర్, నేరటి కుమార్, కన్నేబోయిన లింగస్వామి, చెడే అంబేద్కర్, అలువాల శంకర్, ఎండి షకీల్, సుంకరబోయిన అఖిల్, ఒంటెపాక బాలరాజ్, దప్పు యాదగిరి, ఎలుక సైదులు మందుల వెంకటేష్ ,కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ పురస్కారం అందుకున్న డా.శ్రీదేవి

### అభినందనలు తెలిపిన మేడ్చల్ జిల్లా వైద్య ఆరోగ్య అధికారులు



**మేడ్చల్, డిసెంబర్ 9 (నిఘా న్యూస్):** రాష్ట్ర టిబి శిక్షణ ప్రదర్శన కేంద్రం, ఎర్రగడ్డ వద్ద నిర్వహించిన కార్యక్రమంలో ఉత్తమ కార్యక్రమాధికారి పురస్కారాన్ని అందుకున్న డాక్టర్ శ్రీదేవిని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ టీ. రఘునాథ స్వామి అభినందిస్తూ సన్మానంచేశారు. ఈ సందర్భంగా, సిద్దార్థ వేదిక, ఇంటిగ్రేటెడ్ డిస్ట్రిక్ట్ ఆఫీస్ కాంప్లెక్స్, అంతాయిపల్లిలోని మొదటి అంతస్తు సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఇది మెడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆరోగ్య, వైద్య కుటుంబ సంక్షేమ విభాగానికి గర్వకారణమైన క్షణం అని అన్నారు. మా జిల్లా అన్ని అంశాల్లో రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలవాలని ఆశిస్తున్నాను. అన్ని కార్యక్రమాధికారులు సిబ్బంది ఇలాంటి పురస్కారాలను తీసుకురావడానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పద్మావతి, డాక్టర్ సరస్వతి, జిల్లా టీకా కార్యక్రమాధికార డాక్టర్ చంద్రకళ, డాక్టర్ కౌశిక్ డాక్టర్ వెంకట్ నరేశ్, మంజుల రెడ్డి, ఉద్యోగులు పాల్గొని డాక్టర్ శ్రీదేవిని అభినందించారు.

## జవహర్ నగర్ లో మహా పడిపూజ



**జవహర్ నగర్, డిసెంబర్ 9 (నిఘా న్యూస్):** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పోలీస్ స్టేషన్ ఎదురుగా వెంకటేష్ గురుస్వామి జ్యోతిరత్నం దామోదర్ గురుస్వామి ఆధ్వర్యంలో కన్నుల పండుగగా అంగరంగ వైభవంగా శ్రీ అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమం జరిగింది. అయ్యప్ప మహా పడిపూజ లలో మొదటగా గణపతి హెూమం, కలశపూజ, సుబ్రహ్మణ్యేశ్వర స్వామి పూజ, శ్రీ అయ్యప్ప స్వామి పూజ అయ్యప్ప స్వాముల శరణు ఘోష నినాదాల నడుమ అయ్యప్ప స్వామి అభిషేకం మహా పడిపూజ జరిగింది. అనంతరం అయ్యప్ప స్వాములకు అయ్యప్ప భక్తులకు అన్నదాన ప్రభువు వెంకటేష్ గురుస్వామి అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు బింగి,లావణ్య సతీష్ గౌడ్, గొడుగు వేణు, జమాల్పూర్ నవీన్, కాంగ్రెస్ పార్టీ జవహర్ నగర్ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ టిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, రెడ్డి శెట్టి మహేష్, పారిశ్రామికవేత్త శైలేష్ యాదవ్, పి.వి.యమ్ బ్రదర్స్ రమేష్ గురుస్వామి, శ్రీను గురు స్వామి, జగన్ గురు స్వామి, శ్రావణ్ గురుస్వామి, శ్రీమాన్ గురుస్వామి, చెన్నారెడ్డి గురుస్వామి, జవహర్ నగర్ గురు స్వాములు, కన్నె స్వాములు, కత్తిస్వాములు, ఘంట స్వాములు, పాల్గొనగా అయ్యప్ప భజన బృందం తాండ్ర సుధాకర్ పాటలు భక్తులను ఎంతగానో అలరించాయి.

## అనుమాన స్పద స్థితిలో ఆటో డ్రైవర్ మృతి



**వలిగొండ, డిసెంబర్ 9 (నిఘా న్యూస్):** వలిగొండ మండల పరిధిలోని ఏదుళ్ళగూడెం గ్రామ సమీపంలో అనుమానాస్పద స్థితిలో డ్రైవర్ మృతి చెందాడు. పోలీసులకు తెలిపిన వివరాలు ప్రకారం యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం మాదారం గ్రామానికి చెందిన సందెల శివ ఆటో నడుపుతూ జీవనాన్ని కొనసాగిస్తున్నాడు. ఆదివారం వేములకొండకు ఆటో కిరాయి ఉందని చెప్పి వెళ్లి తిరిగి రాలేదు. సోమవారం ఉదయం ఏదుల్లగూడెం స్టేజి వద్ద మరణించాడని తెలియడంతో స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. మృతుడి భార్య సందెల శారద ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టామని వలిగొండ ఎస్సై యుగంధర్ గౌడ్ తెలిపారు.

## బోయిన్పల్లిలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



**సిరిసిల్ల, డిసెంబర్ 9 (నిఘా న్యూస్):** కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ జన్మదిన వేడుకలను రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పండ్లను పంపిణీ చేశారు. అనంతరం ఇటీవల ఎన్నికైన యువజన నాయకులను సన్మానించారు. ఈ సందర్భంగా రమణారెడ్డితో పాటు పలువురు మాట్లాడుతూ సోనియాగాంధీతోనే తెలంగాణ సాధ్యమైందని సోనియా గాంధీ సూచనల మేరకు తెలంగాణ రాష్ట్రాన్ని సీఎం రేవంత్ రెడ్డి అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్, సెస్ డైరెక్టర్ కొట్టపల్లి సుధాకర్, మాజీ ఎంపీపీ పర్లపల్లి వేణుగోపాల్, మాజీ జెడ్పిటిసి పులి లక్ష్మీపతి గౌడ్, నాయకులు సంభ లక్ష్మి రాజం ,ఏనుగుల కనకయ్య, ఏఎంసీ వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి బైట్స్ వన్నెల రమణారెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బోయిని ఎల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## పొంగిపొర్లుతున్న డ్రైనేజీ



**మేడ్చల్, డిసెంబర్ 9 (నిఘా న్యూస్):** మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలో వివిధ వార్డులలో డ్రైనేజీ అస్తవ్యస్తంగా తయారయింది. డ్రైనేజీలు పొంగి మురుకి నీరు అంతా రోడ్డుపై ప్రవహిస్తుండటంతో కాలనీవాసులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. 21 వ వార్డులో గతవారం పది రోజులుగా డ్రైనేజీ పొంగి రోడ్డుపై ప్రవహిస్తుండడంతో కాలనీవాసులు, అక్కడే ఉన్నటువంటి ఓ ప్రైవేట్ పాఠశాల విద్యార్థులు వెళ్లడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్య గురించి స్థానిక ప్రజాప్రతినిధికి, మున్సిపల్ సిబ్బందికి తెలియజేసిన ఎలాంటి ఫలితం లేదని కాలనీ వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వెంటనే డ్రైనేజీ నీళ్లు రోడ్డుపైకి రాకుండా మున్సిపాలిటీ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



అల్లూరి జిల్లా పాడేరు నియోజకవర్గం లో ఈవీఎం కేంద్రాల భద్రతపై గోడౌన్లను సోమవారం తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నుండి మర్ల మణి, వైసిపి నుండి రమేష్ బిజెపి నుండి రాము నాయుడు ఆమ్ ఆద్మీ పార్టీ నుంచి రాజు తో పాటు ఆర్డీవో తహసిల్దార్ డిప్యూటీ తాసిల్దార్ తదితరులు పాల్గొన్నారు.


*-పాడేరు, డిసెంబర్ 9 (నిఘా న్యూస్):*

## తెలంగాణ తల్లికి బిఆర్ఎస్ పాలాభిషేకం



**రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 9 (నిఘా న్యూస్):** బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కత్తెర పాక కొండయ్య ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసిన బి ఆర్ ఎస్ నాయకులు. రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండల కేంద్రంలో బి ఆర్ ఎస్ నాయకులు తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసి పూల మాలలు వేశారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూల మాల లు వేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు కత్తెరపాక కొండయ్య మాట్లాడుతూ టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచనల మేరకు తెలంగాణ తల్లికి పాలభిషేకం నిర్వహించినట్లు తెలిపారు 2009 నవంబర్ 29న కేసీఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడో అనే నినాదంతో ఆమరణ నిరాహార దీక్షకు పూనుకోగ నుకోగా డిసెంబర్ 9 న కేంద్రంలో తెలంగాణ బిల్లు ప్రవేశ పెట్టడంతో ఈరోజు తెలంగాణ రాష్ట్ర విజయోత్సవం గా పాలాభిషేకం చేసినట్లు తెలిపారు అలాగే తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చడం సరికాదని దానిని ఖండిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బైట్స్ కత్తెరపాక కొండయ్య బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గుంటి శంకర్ బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## కరుణశ్రీకి డాక్టరేట్ ప్రధానం



**వరంగల్, డిసెంబర్ 9 (నిఘా న్యూస్):** వాగ్దేవి ఇంజనీరింగ్ కళాశాల బొల్లికుంట ఇంగ్లీష్ విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్ గా విధులు నిర్వహిస్తున్న శంకేసి కరుణశ్రీ కి విజయవాడలోని కేఎల్ యూనివర్సిటీ డాక్టరేట్ ప్రకటించింది. వరంగల్ జిల్లా ఖిలా వరంగల్ మండలం రంగసాయిపేట ప్రాంతానికి చెందిన శంకేసి కరుణశ్రీ కి ఎంహేన్సింగ్ లెక్సికల్ ఆప్టిట్యూడ్ ఆఫ్ తెలంగాణా సెకండరీ రూరల్ గవర్నమెంట్ స్కూల్ స్టూడెంట్స్ పేరాగ్రాఫ్ రైటింగ్ త్రూ సెలక్ట్ రీజినల్ స్టోరీస్ అంశంపై కేఎల్ యూనివర్సిటీ ఇంగ్లీష్ డిపార్ట్మెంట్ డాక్టర్ సిహెచ్ నీలిమ అసోసియేట్ ప్రొఫెసర్ పర్యవేక్షణలో సమర్పించిన పరిశోధనాత్మక గ్రంధానికి కరుణశ్రీకి డాక్టరేట్ ప్రధానం చేశారు. కేఎల్ యూనివర్సిటీ కరుణ శ్రీ కి డాక్టరేట్ ప్రధానం చేయడం పట్ల రంగసాయిపేట గ్రామ ప్రజలు, మున్నూరు కాపు రాష్ట్ర జిల్లా స్థాయి నాయకులు, వరంగల్ జిల్లా టీఎన్జీవోస్ యూనియన్ నాయకులు స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు వివిధ పరపతి సంఘల అధ్యక్షులు హర్షం వ్యక్తం చేశారు.

## గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం



**వరంగల్, డిసెంబర్ 9 (నిఘా న్యూస్):** వరంగల్ తూర్పు నియోజకవర్గం 32వ డివిజన్ లో స్థానిక కార్పొరేటర్ పల్లం పద్మ, లక్ష్మీ నగర్ లోని సంధ్య అంగన్వాడి కేంద్రానికి, భగత్ సింగ్ నగర్ లోని కళ్యాణి అంగన్వాడి కేంద్రాలలో నిర్వహించిన ఏ.ఎల్.మ్ కమిటి ఏర్పాటు సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. గర్భిణీ స్త్రీలకు పౌష్టిక ఆహారం, శ్రీమంతం కార్యక్రమాలలో పాల్గొనడం జరిగింది. అదేవిధంగా కార్పొరేటర్ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలకు అంగన్వాడీ కేంద్రాలలో పోస్టుగా ఆహారం లభిస్తుందని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆరోగ్యం గా ఉండాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ రమాదేవి ఆశ వర్కర్ రాజేశ్వరి, ఆర్పీ కవిత, నూతనంగా ఎన్నికైన అంగన్వాడి కమిటీ సభ్యులు అంగన్వాడి కేంద్రాలలో గర్భిణీ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## దురాశకుపోతే నష్టపోవడం ఖాయం

### నవభారత్ నిర్మాణ యువసేన అధ్యక్షుడు మెట్టు శ్రీధర్



**పటాన్ చెరు, డిసెంబర్ 9 (నిఘా న్యూస్):** సైబర్ మోసాలపట్ల అప్రమత్తంగా ఉండాలని నవభారత్ నిర్మాన్ యువసేన అద్యక్షుడు మెట్టుశ్రీధర్ ఒక ప్రకటణలో కోరారు. కరోణాలాంటి ప్రాణాంతక వైరస్ తో ప్రపంచం పోరాడి గెలిచినా సైబర్ నేరగాల్లతో ఒడిపోతున్నామని మెట్టుశ్రీధర్ ఆవేదన వ్యక్తం చేశారు. అనవసరమైన లింకులపై క్లిక్ చేయవద్దని, అత్యశకు పోవడం వల్ల కూడా అనేకమంది ప్రజలు తమ డబ్బుని సైబర్ నేరగాల్ల చేతుల్లో మోసపోయి పోగుట్టుకుంటున్నారని నిరక్షరాస్యులకంటే అక్షరాస్యులు ఎక్కువగా మోసపొవడం భాధకరమని మెట్టుశ్రీధర్ అన్నారు. అపరిచిత వ్యక్తులనుండి మెసేజులు ఫోన్ కాల్స్ వచ్చినా లింకులు వచ్చినా అప్రమత్తంగా ఉండాలని అవగాహన, జాగ్రత్తతో వీటిని నివారించగలమన్నారు. ప్రతీ ఒక్కరు సైబర్ మోసాలపట్ల అవగాహన పెంచుకుని ఇతరులకు అవగాహన కల్పించాలని మెట్టు శ్రీధర్ కోరారు.

# ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించండి

### పి.జి.ఆర్.ఎస్.కు 34 వినతులు

### తిరుపతి మున్సిపల్ కమిషనర్ ఎన్.మౌర్య



**తిరుపతి, డిసెంబర్ 9 (నిఘా న్యూస్):** ప్రజల నుండి వచ్చిన ప్రతి సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరించాలని, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో ప్రజల నుంచి 34 వినతులు వచ్చాయని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సుమారు 34 మంది వివిధ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతులు అందించారు. తమ వార్డులో సమస్యలు పరిష్కరించాలని డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ కమిషనర్ కు వినతి పత్రం అందించారు. అలాగే గొల్లవానిగుంట, శ్రీనివాస పురంలో డ్రెయినేజీ కాలువలు, విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని, టౌన్ బ్యాంక్ సమీపంలో రాత్రుల్లో టిఫిన్ బండ్లు ఉండడంతో తాగుబోతుల సమస్య ఎక్కువగా ఉంది పరిష్కరించాలని, టి.డి.ఆర్.బాండ్లు ఇప్పించాలని, ఇండ్ల కోసం నగదు కట్టామని, ఇండ్లు ఇవ్వలేదని డబ్బులు తిరిగి ఇవ్వాలని, పక్కింటివారి చెట్టు మాఇంటిపై పడేలా ఉంది కత్తిరించాలనీ, శెట్టిపల్లిలో రోడ్లు, విద్యుత్ దీపాలు, కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేయాలని, శివజ్యోతి నగర్ లోని అంధుల శరణాలయం వద్ద సమస్యలు పరిష్కరించాలని, గోవింద నగర్ వద్ద డ్రెయినేజీ పార్కుల్లో మరమ్మత్తులు చేయించాలని, కారుణ్య నియామకాల్లో ఉద్యోగం ఇప్పించాలని కమిషనర్ ను ప్రజలు కోరారు. ఆయా విభాగాల అధికారులు వెంటనే సమస్యలు పరిష్కరించాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజనీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ ఆఫీసర్ సేతు మాధవ్, రవి, సెక్రటరీ రాధిక, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు రెడ్డి, వెటర్నరీ ఆఫీసర్ నాగేంద్ర, మేనేజర్ హాసిమ్, డి.ఈ.లు, ఏ.సి.పి.లు, సూపరింటెండెంట్లు, శానిటరీ సూపర్ వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు



**ధర్మపురి, డిసెంబర్ 9 (నిఘా న్యూస్):** నియోజకవర్గంలోని ధర్మారం మండలం మల్లాపూర్ ఎక్స్ రోడ్ వద్ద అఖిల భారత కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సోనియా గాంధీ78వ పుట్టినరోజున కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రదాత నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్ష నెరవేర్చిన తల్లి సోనియా గాంధీ అని కొనియాడారు. 60 ఏండ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షలను గుర్తించి,వారి కలల్ని నిజం చేయడం కోసం తీసుకున్న ఆమె చారిత్రాత్మక నిర్ణయం ఎప్పటికీ చిరస్మరణీయంగా ప్రజల గుండెల్లో నిలుస్తుంది అన్నారు. దేశ ప్రజల హితం కోసం ఆమె చేసిన త్యాగాలు, చూపిన దార్శనికత ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయంగా నిలుస్తాయి. మహిళా సాధికారతకు,సామాజిక సమానతకు ప్రతీకగా నిలిచిన సోనియా గాంధీ ఎంతోమంది జీవితాలను మలిచారు.వారికి తెలంగాణ ప్రజలు ఎప్పటికీ రుణపడి ఉంటారని అన్నారు. సోనియా గాంధీ నేతృత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేదలను అభివృద్ధి పరచడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పత్తిపాక మాజీ ఎంపీటీసీ,డిసిసి జిల్లా ప్రధాన కార్యదర్శి బద్దం అజయ్ పాల్ రెడ్డి,ఏఎంసీ డైరెక్టర్ లు గంధం. మహిపాల్, కొల.శ్రీనివాస్,బద్దం. గంగారెడ్డి,సీనియర్ నాయకులు ఏదుల్ల. అంజయ్య, బంకుటపు కొమురయ్య,అన్నాడి నరసింహారెడ్డి,గడ్డం కొమురెల్లా రెడ్డి, బెక్కం అంజయ్య,స్వర్గం భూమేష్, మల్లాపూర్ గ్రామ శాఖ మెట్టుపల్లి నరేష్ ,నర్సింగాపూర్ గ్రామ శాఖ బత్తిని కనుకయ్య,యశోద కుమార్,ఏదుల్లా లచ్చయ్య,వేముల రాజయ్య,ధర్ముల పోచయ్య,భూక్య రాజునాయక్,బద్దం మోహన్ రెడ్డి,బద్దం కమలాకర్ రెడ్డి, బొజ్జ శ్రీనివాస్, కోయడ రవీందర్ గౌడ్,కుమ్మరి మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## నరసన్నపేట ఇచ్ఛాపురం హైవేను.. ఆరు లైన్లకు విస్తరించాలి

- జాతీయ రహదారుల శాఖ అధికారులకు సూచించిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు
- జిల్లాలో హైవే పనులపై సమీక్ష



**శ్రీకాకుళం, డిసెంబర్ 9 (నిఘా న్యూస్):** రాష్ట్ర సమగ్ర అభివృద్ధిలో భాగమయ్యేలా స్థానిక జిల్లా మీదుగా ఉన్న జాతీయ రహదారి - 16ను మరింతగా అభివృద్ధి చేయాల్సి ఉందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అభిప్రాయం వ్యక్తం చేశారు.దీనికి అనుగుణంగా నరసన్నపేట - ఇచ్ఛాపురం మధ్య ఉన్న జాతీయ రహదారిని ఆరు లైన్లకు విస్తరించాలని సూచించారు. హైవే అధికారులతో విశాఖపట్నంలో జరిగిన సమావేశంలో శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ తో సమీక్ష నిర్వహించారు. ఇప్పటికే విశాఖపట్నం - నరసన్నపేట వరకు 100 కిలోమీటర్ల మేర 6 లైన్ల జాతీయ రహదారి ఉందని, ఒడిశా సరిహద్దు ఇచ్ఛాపురం వరకు కూడా ఇదే విధంగా విస్తరణ చేపట్టాలని తెలిపారు. దీని కారణంగా ప్రయాణం, సరుకు రవాణా వేగవంతం చేయవచ్చని పేర్కొన్నారు. దీనితో పాటు నూతనంగా నిర్మాణం కానున్న భోగాపురం - మూలపేట పోర్టును అనుసంధానం చేసేలా విశాఖపట్నం - మూలపేట బీచ్ కారిడార్ రోడ్డు ప్రతిపాదనలపై పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు.ఈ నిర్మాణం పూర్తయితే జిల్లాలోని మత్స్యకార గ్రామాలను జాతీయ రహదారితో కలపడంతో పాటు ఎగుమతులు పెరిగి మత్స్యకారుల జీవన ప్రమాణాలు పెంచవచ్చని వివరించారు. దీనితో పాటు శ్రీకాకుళం నగరంలోకి వాహనాలు సులభంగా రాక పోకలు సాగించేలా నవభారత్ జంక్షన్ నుంచి బైపాస్ వరకు ఉన్న జాతీయ రహదారిపై అప్రోచ్ రోడ్డు నిర్మాణం, అభివృద్ధి పనులు చేపట్టాలని ఆదేశించారు. దీనిపై స్పందించిన హైవే అధికారులు, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్ళి, పనుల వేగవంతానికి కృషి చేస్తామని తెలిపారు.

## శ్రీమద్ భక్తి వికాస్ స్వామి మహారాజ్ ప్రవచనాలు



**ప్రొద్దుటూరు, డిసెంబర్ 9 (నిఘా న్యూస్):** ప్రపంచ శాంతిని కాంక్షిస్తూ ప్రపంచ వ్యాప్తంగా పర్యటిస్తూ ప్రొద్దుటూరు ఇస్కాన్ మందిరానికి ఆదివారం విచ్చేసిన పరమ పూజ్యశ్రీ శ్రీమద్ భక్తి వికాస్ స్వామి మహారాజ్ సోమవారం బొల్లవరం లో ప్రవచన ప్రసంగం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగవద్గీతను చదవడంవల్ల మంచి చెడు విచక్షణా జ్ఞానం తెలుస్తుందన్నారు. తాను లండన్ లో పుట్టి 20 ఏళ్ల వయసులో హరేరామ హరేకృష్ణ మహా మంత్రంతో సంపూర్ణంగా కృష్ణచైతన్యాన్ని స్వీకరించడం జరిగిందని వివరించారు. గత 50 ఏళ్లలో ప్రపంచవ్యాప్తంగా పర్యటించి అందరికి ఆధ్యాత్మిక ప్రవచనాలు చేస్తున్నానన్నారు. నేడు ప్రపంచ వ్యాప్తంగా కులం, మతం, పేద, ధనిక అనే తారతమ్యం లేకుండా ప్రజలందరు అంతులేని శారీరక, మానసిక సమస్యలతో సతమతమౌతున్నారని, అటువంటి జీవితాల్లో వెలుగును నింపి వారికి ప్రశాంతమైన మానవ జీవిత పరిపూర్ణత్వాన్ని తెలియచేయాలనే ఉద్దేశంతో ప్రపంచ వ్యాప్తంగా పర్యటిస్తున్నాన్నానని తెలిపారు. భగవద్గీత గొప్పతనాన్ని, ప్రజలందరు చదవ వలసిన ఆవశ్యకతను భక్తులకు వివరించారు. ఈ సందర్భంగా పాల్గొన్న భక్తులకు అన్నప్రసాద వినియోగం జరిగింది. కార్యక్రమంలో దీక్షా గురువు త్రిదండి సన్యాసి భక్తివికాస స్వామి, శిక్షా గురువు శ్రీమాన్ మదురేసు దాసు తదితరులు పాల్గొన్నారు. ఫోటో పిడిటిఆర్ 8 మాట్లాడుతున్న శ్రీమద్ భక్తివికాస్ స్వామి మహారాజ్ మానవ జీవిత పరిపూర్ణత్వాన్ని తెలియచేయాలనే ఉద్దేశంతో ప్రపంచ వ్యాప్తంగా పర్యటిస్తున్నాన్నానని తెలిపారు. భగవద్గీత గొప్పతనాన్ని, ప్రజలందరు చదవ వలసిన ఆవశ్యకతను భక్తులకు వివరించారు. ఈ సందర్భంగా పాల్గొన్న భక్తులకు అన్నప్రసాద వినియోగం జరిగింది. కార్యక్రమంలో దీక్షా గురువు త్రిదండి సన్యాసి భక్తివికాస స్వామి, శిక్షా గురువు శ్రీమాన్ మదురేసు దాసు తదితరులు పాల్గొన్నారు.

# సత్వర న్యాయం కోసం గ్రీవెన్స్ డే

- గ్రీవెన్స్ డే కార్యక్రమంలో 23 ఫిర్యాదులు
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



**రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 9 (నిఘా న్యూస్):** రాజన్న సిరిసిల్ల ప్రజల వద్ద నుండి పిర్యాదులు స్వీకరించి ప్రతి పిర్యాదుపై స్పందించి బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా గ్రీవెన్స్ డే ప్రతి సోమవారం ఉదయం10 గంటల నుండి మూడు గంటల వరకు జిల్లా పోలీసు కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహిస్తామని జిల్లా ఎస్పీ తెలిపారు ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమావారం గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహిస్తున్నామని, అందులో భాగంగా నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమనికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 23 ఫిర్యాదులు స్వీకరించి ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా పరిష్కరించాలని ఆదేశించారు. భూ తగాదాలు,ఆస్థి తగాదాల విషయంలో చట్ట ప్రకారం, నిబంధనలకు అనుగుణంగా నడుచుకుంటూ బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా చూడాలని సూచించారు.గ్రీవెన్స్ డే ఫిర్యాదులు ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందిస్తున్నామన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ నిర్వహిస్తూనే అసాంఘిక శక్తులు, నేరస్థుల పట్ల కఠిన వైఖరి అవలంభిస్తూ శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా చూస్తామని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.



మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో గండిమైసమ్మ సమీపంలో నిర్మించిన బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ పబ్లిక్ మీటింగ్ లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, సహచర ఎమ్మెల్యే లతో కలిసి పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి.

*-ఉప్పల్, డిసెంబర్ 9 (నిఘా న్యూస్):*

## గ్రామాల అభివృద్దే కాంగ్రెస్ లక్ష్యం

### వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**పెబ్బేరు, డిసెంబర్ 9 (నిఘా న్యూస్):** పెబ్బేరు మండలంలోని రామమ్మ పేట గ్రామంలో సోమవారం 20 లక్షలతో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులకు ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి భూమి పూజ చేశారు. ప్రతి గ్రామ పంచాయతీకి పరిపాలన పరంగా సిబ్బంది ఉండేందుకు గాను భవనం ఉండాలని ఉద్దేశంతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం నూతన భవనాల నిర్మింపజేస్తున్నారని ఆయన అన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వంలో గ్రామాల అభివృద్ధిని మరిచిపోయారని ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక పిచ్చి ఆరోపణలు చేస్తున్నారన్నారు. ప్రజాపాలన ఏర్పడి ఏడాది పూర్తి అయిన సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన విజయవత్సవాల్లో భాగంగా పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందని,గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పని చేస్తుందని, గ్రామాల్లో విద్య ,వైద్యం పట్ల తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ రామమ్మపేట గ్రామానికి బీటి రోడ్డు త్వరలోనే చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అదికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్ లో బిర్లా ఓపోస్ పెయింటింగ్ షోరూం ప్రారంభం



**మేడ్చల్, డిసెంబర్ 9 (నిఘా న్యూస్):** మేడ్చల్ పట్టణంలో నూతనంగా బిర్లా ఓపస్ పెయింటింగ్ షోరూంను ఆ సంస్థ చైర్మన్ ఆఫీస్ హెడ్ ఆదిత్య,సీఈఓ రక్షిత్ సోమవారం ముఖ్య అతిథులుగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులను బిర్ల ఒపస్ మేడ్చల్ షోరూం నిర్వాహకులు సోహన్ శాలువా కప్పి సన్మానం చేశారు. నిర్వాహకులు సోహన్ చౌదరికి చైర్మన్ హెడ్ ఆఫీస్ ఆదిత్య,సీఈఓ రక్షిత్ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం బిర్లా ఓపస్ పెయింట్స్ మేడ్చల్ షోరూం నిర్వాహకులు సోహన్ చౌదరి మాట్లాడుతూ ప్రజలకు అందుబాటు ధరల్లో తమ వద్ద పెయింట్లు లభిస్తాయని తెలిపారు. ప్రతి ఖరీదులో అదనంగా 10 శాతం పెయింట్ ను ఉచితంగా ఇస్తామని చెప్పారు. కార్యక్రమంలో బిర్లా ఓపస్ పెయింట్స్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## పంట పొలాల్లోకి దూసుకెళ్లిన బస్సు

### పాఠశాల బస్సుకుతప్పిన ప్రమాదం

### 20 మంది విద్యార్థులకు గాయాలు




**మేడ్చల్, డిసెంబర్ 9 (నిఘా న్యూస్):** మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బండ మాదారం వద్ద చాణిక్య విజన్ స్కూల్ కు పెను ప్రమాదం తప్పింది. డ్రైవర్ నిర్లక్ష్యంతో బస్సును నడపడం వలన బస్సు పక్కనే ఉన్న పంట పొలాలలోకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో దాదాపు 20 మంది విద్యార్థులకు స్వల్ప గాయాలయ్యాయి. దీనితో ఒక్కసారిగా విద్యార్థులు భయాందోళనకు గురయ్యామని తెలిపారు. విషయం తెలుసుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు సంఘటన స్థలానికి చేరుకొని విద్యార్థులందరూ క్షేమంగా బయట పడటంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. బస్సులో దాదాపు 30 మంది విద్యార్థులతో మధ్యాహ్నం మూడున్నర తర్వాత పాఠశాల నుండి బయలుదేరి మధ్యలో గిర్మాపూర్, రాయిలాపూర్ గ్రామాలలో విద్యార్థులను దింపి బండ మాదారం గ్రామానికి వెళుతుండగా మధ్యలో డ్రైవర్ నిర్లక్ష్యం వల్ల అదుపుతప్పి పక్కనే న్నా పంట పొలాల లోకి దూసుకెళ్లింది. విషయం తెలుసుకున్ మేడ్చల్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని డ్రైవర్ ను పోలీస్ స్టేషన్ తరలించి విచారణ చేస్తున్నారు.

# అయ్యప్ప దేవాలయంలో.. లెక్కా పత్రం లేని వసూళ్లు

**ఇది కేరళకు చెందిన మందిరం**

**ఇష్టా రాజ్యాంగా వసూళ్లు చేస్తాం**

**ఎండోమెంట్ అధికారులకు భక్తుల ఫిర్యాదు**

**దేవాదాయ శాఖ ఆధ్వర్యంలోకి తీసుకోవాలని విజ్ఞప్తి**



**అంబర్ పేట్ డిసెంబర్ 9 (నిఘా న్యూస్)**
బాగ్ అంబర్ పేట్ గురువాయురప్ప శ్రీ కృష్ణ మందిరంలో జరిగిన, జరుగుతున్న అవకతవకలపై పూర్తిస్థాయిలో విచారణ జరిపించాలని, మందిరాన్ని ఎండోమెంట్ పరిధిలోకి తీసుకురావాలని అయ్యప్ప స్వాములు రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం దేవాదాయ ధర్మాదాయ శాఖ అదనపు కమిషనర్ జ్యోతిని గురుస్వాములు సతీష్ ముదిరాజ్, అంబటి గిరి రాజు , తిరుపతి గుప్తా, మురుగన్ గంజి యాదగిరి తదితరులు కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ దేవాలయంలో భక్తులకు కనీస సౌకర్యాలు కల్పించడంలో దేవాలయ కమిటీ విఫలమైందని,దీనివల్ల భక్తులు అయ్యప్ప నిత్యం ఇబ్బందులు పడుతున్నరని వారు తెలిపారు. అదేవిధంగా దేవాలయ కమిటీ పూజల పేరుతో భక్తుల నుండి భారీగా డబ్బులు వసూలు చేస్తున్నదని, దీనికి సంబంధించిన లెక్క పత్రాలు ఉండటం లేదని వారు ఆరోపించారు. సౌకర్యాలు, డబ్బుల వసూళ్లపై ఎవరైనా ప్రశ్నిస్తే ఇది కేరళకు చెందిన మందిరమని, మేము ఇష్టమొచ్చినట్లు చేసుకుంటామని కమిటీ వారు దురుసుగా మాట్లాడుతున్నారని తెలిపారు.

అయ్యప్ప సీజన్ లో దేవాలయంలో నిర్వహించే పడి పూజకు, మాల ధారణ, మాల విసర్జన, ఇరుముడిలు తదితర వాటికి ఈ దేవాలయం కమిటీ వారు స్వాముల వద్ద పెద్ద ఎత్తున డబ్బులు వసూలు చేస్తున్నారని, కానీ స్వాములు ఉండటానికి విలువ దేవాలయంలో కనీస సౌకర్యాలు కల్పించడం లేదని వారు పేర్కొన్నారు. ఈ మందిరం లెక్కలకు సంబంధించి ఎలాంటి రికార్డులు ఉండడం, కమిటీ వారు ఇస్తారాజ్యంగా వ్యవహరిస్తున్నారని స్వాములు ఆరోపించారు. ఈ విషయమై గతంలో కూడా దేవాదాయ ధర్మాదాయ శాఖలో ఫిర్యాదు చేసినట్లు స్వాములు తెలిపారు. దీనిపై దేవాలయ ధర్మాదాయ కమిషనర్, అదనపు కమిషనర్ లు విచారణ జరిపించి గురువాయర్ శ్రీకృష్ణ దేవాలయాన్ని ఎండోమెంట్ పరిధిలోకి తీసుకురావాలని స్వాములు కోరారు.

## సీసీటీవీల నిర్వహణకు ఆదిత్య బిర్లా విరాళం



**మల్కాజిగిరి డిసెంబర్ 8 (నిఘా న్యూస్)**
ఆదిత్య బిర్లా గ్రూప్ వైస్ చైర్మన్ రాజశ్రీ ఇబ్రహీంపట్నం పరిధిలో పుష్పశ్రీ ఫ్యాక్టరీని ప్రారంభించారు. ఈ సందర్భంగా రాచకొండ కమిషనర్ సుధీర్ బాబుతో మాట్లాడారు. రాచకొండ కమిషనరేట్ భౌగోళిక పరిస్థితులను, నేర నియంత్రణ విధానాలను, షి టీమ్స్ పనితీరును, సీసీటీవీల నిర్వహణ వంటి పలు అంశాల గురించి ఆమె రాచకొండ సిపిని అడిగి తెలుసుకున్నారు. కమిషనర్ కోరిక మేరకు ఆదిత్య బిర్లా గ్రూప్ తరపున కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద రాచకొండ పరిధిలోని సీసీటీవీల నిర్వహణ కోసం ఇతర కార్యక్రమాలకు నిధులు కేటాయించి అవసరమైన సాంకేతిక పరమైన తోడ్పాటు కూడా అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అప్ప డైరెక్టర్ అభిలాష బిస్త్, డిసిపి మహేశ్వరం సునీత రెడ్డి, ఇబ్రహీంపట్నం ఏసిపి రాజు, కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఫిర్యాదులను... ప్రత్యర్థులకు అమ్ముకుంటున్న అధికారులు?



**సిద్దిపేట డిసెంబర్ 9 (నిఘా న్యూస్)**
గత ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వ హయాంలో ముస్త్యాల నర్సవ్వ భర్త ముస్త్యాల కనకయ్యని అర్హులైన పేదలుగా గుర్తించి వారి పేరున 100 చదరపు గజాల పక్క ఇంటి నివేశన స్థల జాయింట్ పట్టా సర్టిఫికెట్ ను ఇచ్చింది. ఐతే ఆ జాయింట్ పట్టా సర్టిఫికెట్ ను కనకయ్య చూపిస్తూ తన ఇద్దరు తమ్ముళ్లకు, పట్టా సర్టిఫికెట్ లో ఉన్న దానికి రెట్టింపుగా సుమారు రెండు వందల యాభై, మూడు వందల చదరపు గజాలను అక్రమంగా ఆక్రమించి ఇంటి నిర్మాణ పనులు చేపడుతుండుతున్న విషయాన్ని గమనించిన గ్రామస్థులు , ప్రారంభ దశలోనే పంచాయితీ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లి అభ్యంతరం వ్యక్తపరిచిన ఫలితం లేక పోవడంతో ప్రజా వాణిలో పిర్యాదు చేశారు. స్పందించిన జిల్లా అధికారులు కొండపాక మండల పరిషత్ పంచాయితీ అధికారితో, గ్రామ పంచాయితీ కార్యదర్శిచే, ముస్త్యాల కనుకయ్య చేపడుతున్న నిర్మాణాలపై వచ్చిన అభ్యంతర కర విషయాలపై గ్రామస్తులు వారి వివరాలను తెలుపగలరని పంచాయితీ కార్యాలయంలోని నోటిస్ బోర్డుపై గోడ పత్రికను వేశారు. నోటిస్ లో ఉన్న సారాంశానికి బదులు గ్రామస్థులు, వారి అభ్యంతరాలను రాతపూర్వకంగా తెలియజేస్తున్న వారి వివరాలను గోప్యంగా ఉంచవలసిన పంచాయితీ కార్యదర్శి అభ్యంతరం వ్యక్తం చేస్తున్న వారి ఫోటోలను తీసి బహిర్గతం చేసి గ్రామంలో కల్లోలాలు సృష్ఠించే విధంగా చేస్తుందని ఆరోపణలు వెలువడుతున్నాయి. ఇతరుల సమాచారం బహిర్గతం చేయడం చట్టపరమైన నేరమని పలువురు విద్యావంతులు అంటున్నారు.

## రెవిన్యూ సదస్సులతో.. భూ సమస్యల పరిష్కారం

**45 రోజుల్లో అర్జీల పరిష్కారానికి కృషి**

**జిల్లా ఇంచార్జి మంత్రి సవిత**



**ప్రొద్దుటూరు డిసెంబర్ 9 (నిఘా న్యూస్)**
ప్రజల భూ సమస్యల పరిష్కారానికే రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని, ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని 45 రోజుల్లో వినతులకు పరివష్కారాలు చూపుతామని జిల్లా ఇన్చార్జి మంత్రి ఎస్.సవిత పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక దొరసానిపల్లి గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఎమ్మెల్యే వరదరాజులరెడ్డితో కలిసి మంత్రి సవితమ్మ ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ రెవెన్యూ సదస్సుల్లో ప్రజలు ఇచ్చిన అర్జీలలో సత్వర పరిష్కారానికి వీలైనవి వెంటనే పరిష్కరిస్తామన్నారు. తక్షణమే పరిష్కరించలేనివి పరిశీలించి 45 రోజుల్లో తప్పక పారిష్కరిస్తామని తెలిపారు. గడిచిన అయిదేళ్లలో రాష్ట్ర వ్యాప్తంగా భూ సమస్యలు అధికమయ్యాయని అన్నారు.కొందరు దౌర్జన్యాలతో తమ భూములు ఆక్రమించుకున్నారంటూ బాధితులు తమ ప్రభుత్వానికి వివిధ కార్యక్రమాల ద్వారా వినతి పత్రాలు అందజేశారన్నారు. ఐదు నెలల కాలంలో ప్రజల నుంచి వివిధ సమస్యలపై లక్షా 70 వేలకు పైగా వినతులు రాగా అందులో 80 వేల వరకు భూ సమస్యలపైనే వచ్చాయన్నారు. బాధితుల నుంచి వస్తున్న వినతుల నేపథ్యంలో భూ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని సీఎం చంద్రబాబు నాయుడు నిర్ణయించారన్నారు. ఈ సదస్సుల్లో రెవెన్యూ, అటవీ, దేవాదాయ శాఖ అధికారులు రికార్డులతో సహా పాల్గొంటున్నారన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం చూపొద్దని అధికారులకు మంత్రి ఆదేశించారు. చంద్రబాబునాయుడు నేతృత్వంలో ఏర్పడిన ఎన్డీయే ప్రభుత్వం ఐదు నెలల కాలంలోనే అభివృద్ధి, సంక్షేమాన్ని పరుగులు పెట్టిస్తోందన్నారు. ఒకవైపు పల్లె పండుగ పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీలు నిర్మిస్తున్నామన్నారు. ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లుగా అన్నక్యాంటీన్లను ఏర్పాటు చేశామన్నారు. ఉచిత ఇసుక అందజేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం తెచ్చిన ల్యాండ్ టైటిల్ యాక్ట్ ను రద్దు చేశామన్నారు. ఐదు ఏళ్లలో యువతకు 20 లక్షల ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్న మాట మీద నిలబడి, మెగా డీఎస్సీ నిర్వహణకు సీఎం చంద్రబాబునాయుడు తొలి సంతకం చేసిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా పరిశ్రమల స్థాపనకు పెట్టుబడుదారులను ఆహ్వానిస్తున్నామన్నారు. ఇప్పటికే వేల కోట్ల రూపాయల మేర పెట్టుబడులు పెట్టడానికి పారిశ్రామిక వేత్తలు రాష్ట్రానికి క్యూ కడుతున్నారన్నారు. కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయబోతున్నామన్నారు.

ప్రొద్దుటూరు శాసనసభ్యులు నంద్యాల వరదరాజుల రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజా సంక్షేమానికి, రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్నారని తెలిపారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా నిరంతరం అభివృద్ధి, సంక్షేమానికి ముఖ్యమంత్రి పాటు బడుతున్నారన్నారు.

### బిసి భవన్ ఏర్పాటు చేయాలి

బిసి భవన్ ను ఏర్పాటు చేయాలని బిసి నాయకులు బొర్రా రామాంజనేయులు కోరగా మంత్రి సానుకూలంగా స్పందించారు. ముఖ్యమంత్రి త్వరలోనే బిసి భవన్ ను పూర్తి చేస్తామని తెలిపినట్లు వివరించారు. ఈ సమావేశంలో ఆర్డీవో సాయిశ్రీ, తహశీల్దార్ గంగయ్య, రెవెన్యూ, అటవీ, దేవాదాయశాఖ అధికారులు, దొరసానిపల్లె సర్పంచ్ అరవ ఈశ్వరమ్మ, మాజీ ఎమ్మెల్యే లింగారెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శులు సిఎం సురేష్ నాయుడు, మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, మాజీ ఎంపిపి రాఘవరెడ్డి, మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఆసం రఘు రామిరెడ్డి, దొరసానిపల్లె మాజీ సర్పంచ్ భాస్కర్ రెడ్డి, జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు కొని రెడ్డి శివ చంద్రారెడ్డి, జడ్పీటీసీ మహేశ్వర రెడ్డి, బిసి నాయకులు చల్లా రాజగోపాల్ యాదవ్, రామిశెట్టి, బొర్రా రామాంజనేయులు, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, నేతలు, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయంలో సోనియమ్మ జన్మదిన వేడుకలు

**బర్త్ డే కేకు కట్ చేసిన మున్సిపల్ చైర్మన్ భర్త**



**తూప్రాన్ డిసెంబర్ 9 (నిఘా న్యూస్)**
తూప్రాన్ పురపాలక సంఘ పరిధిలో తెలంగాణ రాష్ట్ర ప్రధాత 60 ఏళ్ల తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను కలసాకారం చేసిన తెలంగాణ తల్లి సోనియమ్మ పుట్టినరోజు వేడుకలను మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్పర్సన్ భర్త మామిండ్ల కృష్ణ ముదిరాజ్ వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించినారు. బర్త్డే కేక్ కట్ చేసి నోరు తీపి చేసుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడడానికి తెలంగాణ రాష్ట్ర ప్రజల సహకారం కావడానికి సోనియమ్మ ముఖ్య భూమికయని డిసెంబర్ 9న తెలంగాణ ప్రకటన చేసిందని ఆమెను కొనియాడారు. తదనంతరం తల్లి సోనియమ్మ జన్మదినం సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి యందు రోగులకు పండ్లు బ్రెడ్ పంపిణీ చేశారు. ఇందులో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మామిండ్ల కృష్ణ, కౌన్సిలర్లు పల్లెర్ల జ్యోతి రవీందర్ గుప్తా, శ్రీశైలం గౌడ్, కుమ్మరి రఘుపతి కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేత మహేందర్ రెడ్డి, జింక మల్లేష్, నాగరాజ్ గౌడ్, నాయకులు భాస్కర్ రెడ్డి, ఉమార్, చిట్టిమిల అనిల్, అజర్, సమీర్, బొల్లు నరేందర్, బొల్లు నాగులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు అశేష జనహాని పాల్గొన్నారు.

## ఖమ్మం కలెక్టరేట్‌లో ఏసీబీ సోదాలు

**పట్టుబడిన సీనియర్ అసిస్టెంట్**



**ఖమ్మం డిసెంబర్ 9(నిఘా న్యూస్)**
ఖమ్మం కలెక్టరేట్ లో ఏసీబీ అధికారులు ట్రెజరీ లో విధులు నిర్వహిస్తున్న సీనియర్ అసిస్టెంట్ నగేష్ ను లంచం తీసుకుంటుండగా పట్టుకున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తూ రిటైర్డ్ అయిన అటెండర్ భార్యకు పెన్షన్ డబ్బులు రూ.నాలుగు లక్షలు రాగా వాటిని శాంక్షన్ చేసేందుకు రూ.40 వేలు డిమాండ్ చేసినట్లు తెలిపారు.బాధితులు ఏసీబీని ఆశ్రయించడంతో సోమవారం సీనియర్ అసిస్టెంట్ నగేష్ రూ.40 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడినట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. బాధితురాలు తన భర్త పింఛను కోసం నగేష్ ని కలవగా రూ. 40 వేలు డిమాండ్ చేశారని దానికి సంబంధించిన ఆడియో, వీడియో రికార్డులతో తమను ఆశ్రయించినట్లు ఏసీబీ అధికారులు తెలిపారు.రికార్డుల ఆధారంతో నిందితుడు నగేష్ ను అదుపులోకి తీసుకున్న ఏసీబీ అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సకల శాస్త్రముల సారాంశం భగవద్గీత

**ముగిసిన భగవద్గీత శ్లోక కంఠస్థ పఠన పోటీలు**

**విజేతలకు బహుమతులు అందజేసిన అతిధులు**



**నంద్యాల డిసెంబర్ 9 (నిఘా న్యూస్)**
భగవద్గీత సకల శాస్త్రముల సారాంశమని, మానవుడు మాధవుడుగా తనను తాను సముద్ధరించుటకు ఉపకరించే గ్రంధరాజము భగవద్గీత అని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో నంద్యాల పట్టణం, పద్మావతీ నగర్ లోని శ్రీకృష్ణ మందిరం నందు నిర్వహించిన భగవద్గీత శ్లోక కంఠస్థ పఠన పోటీలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు నగదు బహుమతులతో పాటు ప్రశంసా పత్రం, రామాయణ సంగ్రహం పుస్తకాలను బహూకరించారు. 6-7 తరగతులలో బి.సుస్మిత - ప్రథమ, ఎస్ చతురశ్రీ- ద్వితీయ, ఎన్.హనీష- తృతీయ 8-9 తరగతుల విభాగంలో యం.సూర్య ధరణి - ప్రథమ, బి. తరుణ్- ద్వితీయ, యం.షణ్ముఖేశ్వరి- తృతీయ విజేతలుగా నిలిచారు. పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు శ్రీకృష్ణ మందిర కమిటీ భోజన సౌకర్యాలు కల్పించారు. ఈ పోటీలకు యం.పార్వతి, డాక్టర్ ఎస్.దేవి దయానంద సింగ్, జి భానోజీ రావు, కె.శిరీష, యం. సంగీత, అపర్ణ దీపిక పుష్పలత, యం.సత్యా రెడ్డి న్యాయం నేతలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు పార్ధసారధి కృష్ణ, విజయ చంద్రుడు, వెంకటేశ్వర్లు, పృథ్విరాజ్ యాదవ్, గోపాలకృష్ణ యాదవ్, శివశంకర్ యాదవ్, అరుణమ్మ,లక్ష్మీదేవి, వెంకటమ్మ, శ్రీకృష్ణ భగవాన్ సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

## ఉప్పల్ స్కై వాక్ నుండి దూకిన వ్యక్తి

**స్వల్ప గాయాలతో బయటపడిన వైనం**

**వెంటనే చికిత్స అందించిన పోలీసులు**



**ఉప్పల్ డిసెంబర్ 9(నిఘా న్యూస్)**
ఉప్పల్ స్కైవాక్ నుండి దూకి ఓ వ్యక్తి ఆత్మహత్య ప్రయత్నం చేసిన సంఘటన ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. అడ్మిన్ ఎస్ఐ కోటేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం. మెదక్ జిల్లా సంగారెడ్డి భవాని నగర్ కు చెందిన ఫ్రాన్సిస్(42) ఉప్పల్ స్కైవాక్ నుండి దూకి ఆత్మహత్యకు పాల్పడగా స్వల్ప గాయాలయ్యాయి. వెంటనే అతన్ని పోలీసు సిబ్బంది ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లి ప్రాథమిక చికిత్స చేయించారు. ఫ్రాన్సిస్ మానసికస్థితి బాగోలేక పోవడంతో దూకినట్లు, ఎలాంటి సమాచారం సరిగా ఇవ్వడం లేదని తెలిపారు. ప్రథమ చికిత్స అనంతరం ఉప్పల్ పిఎస్ కి ప్రాన్సిస్ ని తీసుకొచ్చి కౌన్సెలింగ్ ఇచ్చినట్లు తెలుస్తోంది. ఈ మేరకు ఉప్పల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.

## నాటు సారా బెల్లం పట్టివేత



**ఇల్లందు డిసెంబర్ 9(నిఘా న్యూస్)**
ప్రొహిబిషన్ ఆండ్ ఎక్సైజ్ స్టేషన్ వారికి విశ్వసనీయ సమాచారం మేరకు ఇల్లందు మండల పరిధిలో గల ముకుందాపురం గ్రామానికి చెందిన మాసబత్తిని వెంకటరమణ ఇంట్లో బెల్లం ఉందన్న సమాచారంతో వెళ్లి సోదాలు నిర్వహించారు.నాటు సారా తయారీకి ఉపయోగించే 100 కేజీల బెల్లం ఐదు కేజీలు పటిక నాటుసారా ఐదు లీటర్ల క్యాన్ ను స్వాధీన పరచుకోవడం జరిగిందన్నారు. నాటు సారా అమ్మడం. రవాణా చేయడం చట్టరీత్యా నేరమని తెలిపి. సదురు వ్యక్తిపై కేసు నమోదు చేసి. అరెస్ట్ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్ అచ్చారావు. ప్రొహిబిషన్ ఆండ్ ఎక్సైజ్ ఎస్ ఐ. సిబ్బంది రవిబాబు యాకుబ్ పాషా బాబా మల్లికార్జున్ నరసింహ చారి తులసమ్మ నర్సిరెడ్డి పాల్గొన్నారు.

## పశువైద్యశాలలో ప్రైవేటు వ్యక్తుల పెత్తనం

**వైద్యుల నిర్లక్ష్యంతో పాడి గేదె మృతి**

**పర్మినెంట్ డాక్టర్ ను నియమించాలని**

**బిఆర్ఎస్ డిమాండ్**



**ముస్తాబాద్ డిసెంబర్ 9 (నిఘా న్యూస్)**
ప్రభుత్వ పశు వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే తన ఆవు మరణించిందని, రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రానికి చెందిన బొమ్మెల ఎల్లారెడ్డి అనే పాడి రైతు ఆవేదన వ్యక్తం చేశారు.పొట్టతో ఉన్న ఆవు చని పోవడంతో ప్రభుత్వ పశు వైద్యశాల దగ్గరకు తీసుకువచ్చి నిరసన తెలియజేశారు. సమాచారం తెలుసుకున్న రైతులందరూ అక్కడికి వచ్చారు. బీఆర్ఎస్ పార్టీ యూత్ మండల అధ్యక్షుడు శీలం స్వామి రైతుల పక్షాన సంబంధిత డాక్టర్ ను వివరణ కోరగా పొంతన లేని సమాధానం చెప్పడంతో వెంటనే వైద్యుల నిర్లక్ష్యం విషయమై సంబంధిత పశువైద్య జిల్లా అధికారి జేడీ ఫోన్ చేసి విషయం తెలియజేశామని స్వామి పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ ముస్తాబాద్ పశు వైద్యశాల ఉన్నా లేనట్టేనని, ఎలాంటి ఉపయోగం లేదని మండిపడ్డారు. మందులు పక్కదారి పడుతున్నటువంటి విధానం, హాస్పిటల్ కు ఏ మందులు వస్తున్నాయో ఏ మందులు పోతున్నాయో కూడా సంబంధిత డాక్టర్ కు అవగాహన లేకుండా ప్రైవేటు వ్యక్తులు పెత్తనం చెలాయిస్తున్నటువంటి విధానాన్ని ఉన్నతాధికారులకు వివరించడం జరిగిందన్నారు.చనిపోయిన ఆవు సంబంధించిన రైతు ఎల్లారెడ్డికి ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు. వైద్యశాలలో పర్మినెంట్ ప్రభుత్వ వైద్యుడిని నియమించాలని, మండల కేంద్రంలోనే ఉండాలని సంబంధిత అధికారులను కోరినట్లు తెలియజేశారు. మండల కేంద్రంలో పశుపోషణ చేసే రైతులతో సమావేశం ఏర్పాటు చేయాలని తద్వారా రైతుల సమస్యలన్నీ విని రైతులకు న్యాయం చేయాలని రైతుల పక్షాన జేడి కి చరవాణి ద్వారా తెలిపారు.వారు జరిగిన అవినీతిపై దర్యాప్తు జరిపిస్తామని రైతులకు అండగా ఉంటామని, రైతుల డిమాండ్లకు తగ్గట్టుగా భవిష్యత్తులో ప్రణాళిక రచిస్తామని వారు హామీ ఇవ్వడంతో రైతులు శాంతించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు బొమ్మల ఎల్లారెడ్డి, మెంగని మహేందర్, కనమేని లింగారెడ్డి, దావిరెడ్డి రాజిరెడ్డి, ఈర్ల కనకయ్య, బాల్ రెడ్డి, దేవేందర్, లక్ష్మణ్, మధు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 9440135551 email: nighareporters@gmail.com